# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 12, మే 2025 | 16 పేజీలు




2 లో..

# వైద్య సేవలో.. నిర్లక్ష్యం వహించవద్దు

## రోగులను కుటుంబ సభ్యుల వలె చూడాలి

- చికిత్సలకు ప్రజలను ప్రభుత్వ ఆసుపత్రుల వైపు ప్రోత్సహించాలి
- ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతానికి కృషి
- హెల్త్ కేర్ హబ్‌గా జగిత్యాల.. డయాలసిస్ సెంటర్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు..
- జగిత్యాల ఆసుపత్రికి ఎమ్మారై స్కాన్ మంజూరు
- డాక్టర్లు సకాలంలో వైద్య సేవలు అందించాలి..
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల ప్రాధాన్యం ఇవ్వండి..
- నూరు శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలో చేయించండి..
- ప్రజలు ప్రభుత్వాసుపత్రులను వినియోగించుకోవాలి..
- వైద్యులు ,సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు..
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బలోపేతంపై సమగ్రంగా సమీక్ష



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**
ఆసుపత్రులకు వచ్చే రోగులను మెరుగైన చికిత్సలు అందించడంతోపాటు కుటుంబ సభ్యులు వలే చూస్తూ ప్రజలను ప్రభుత్వ ఆసుపత్రుల వైపు చికిత్సలకై ప్రోత్సహించాలని,తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను అత్యుత్తమ హెల్త్ కేర్ హబ్ గా తీర్చి దిద్దటానికి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్. రాజా నరసింహ పేర్కొన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో మెడికల్ ,హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ డీఎంఈ పరిధిలో ఉన్న ఆస్పత్రుల బలోపేతం పై ఆయా విభాగాల అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అన్ని వివరాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారుల నుంచి ఆసుపత్రులు పనితీరు వైద్యుల సేవలు.. ప్రజల స్పందన.. ఇబ్బందులు.. దవాఖానాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి క్షుణ్ణంగా తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ

## బాధ పడుకుర్రి.. మహేష్‌ను ఇండియాకు రప్పించి.. అన్ని విధాలా ఆదుకొనే బాధ్యత తీసుకుంటా...

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..
జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం పోయి,అక్కడ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మంద మహేష్ కుటుంబాన్ని బిఆర్ఎస్ వర్కింగ్

2 లో..



## ఎప్‌సెట్ ఫలితాలలో అల్ఫోర్స్.. చారిత్రాత్మక విజయం



2 లో..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :




# వైద్య సేవలో నిరక్ష్యం వహించవద్దు



(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ జిల్లా లో అవసరమైన వైద్య పరికరాలు అందజేస్తామన్నారు. జగిత్యాల జనరల్ హాస్పిటల్ కు ఎమ్మారై స్కాన్ ను. మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో గల మూడు డయాలసిస్ సెంటర్లలో రోగులకు అత్యుత్తమైన సేవలు అందించాలని, వారి పట్ల నిరక్ష్యంగా ఉండవద్దని సూచించారు. ఉత్తర తెలంగాణ కు కీలక జిల్లా అయిన జగిత్యాల జిల్లాను వైద్య పరంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. వైద్యులు బాధ్యతయుతంగా పని. చేయాలని, విధుల్లో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూటికి నూరు. శాతం డెలివరీ లను ప్రోత్సాహించాలని ఆదేశాంచారు . ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఇందుకు గ్రామ గ్రామాన అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్ ప్రమాద బాధితులకు జగిత్యాల ధర్మపురి పరిధిలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు. చేస్తామనీ వెల్లడించారు. జిల్లా లో సెంట్రల్ డ్రగ్ సెంటర్ ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. డ్రగ్ సెంటర్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. జగిత్యాల డయాలసిస్ సెంటర్లో రోగులకు మరింత అత్యుత్తమైన సేవలు అందేలా పకడ్బందీగా వైద్యులు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు రోగుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించవద్దని, వారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ అత్యుత్తమైన సేవలందించాలని సూచించారు. సకాలంలో వైద్య సేవలు అందించని వైద్య అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిరక్ష ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అయితే అధికారులు, సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వాసుపత్రుల్లో అత్యాధునికమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా వాటిని సద్విని చేసుకోవాలని కోరారు. ప్రభుత్వాసుపత్రులను మరింత ప్రజల ఆదరించాలని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష ్మణ్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కేంద్రాన్ని మెడికల్ హబ్ గా మార్చేందుకు పూర్తి సహకారం అందించాలని మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఇందుకుగాను 57 కోట్ల 24 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయవలసిందిగా విన్నవించారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 6 కోట్ల 4 లక్షల 26 వేల 416, తెలంగాణ వైద్య విధాన పరిషత్తు ద్వారా 6 కోట్ల 25 లక్షలు, ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సర్జికల్, డ్రగ్స్ కోసం 74 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మెడికల్ కాలేజీ పెండింగ్ బిల్లులు 44 కోట్లు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. ధర్మపురి నుంచి రాయపట్నం, రాయపట్నం నుండి ధర్మారం రాజీవ్ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున ధర్మపురిలో ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కి విన్నవించారు. ఈ మేరకు మంత్రి దామోదర రాజ నరసింహ కు వినతిపత్రం సమర్పించారు...ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఎం సి హెచ్ఏర్పాటు చేయాలనీసూరమ్మ చెరువు రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ భూ సేకరణ కోసం నిధులు మంజూరు చేయాలి అన్నారు కాలికోట సూరమ్మ చెరువు పూర్తయి 43700 ఎకరాలకు సాగు నిరు అందించడం జరుగుతుంది.. అన్నారు రైతుల 3 ఎకరాల భూమికి నష్టా పరిహారం మిగిలివుంది సాధ్యమైనంతగా వేగంగా నిధులు మంజూరు చేయాలి.. అన్నారువేములవాడ లో ట్రామా మంజూరు చేయడం పట్ల వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు..జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణకు జగిత్యాల కేంద్రంగా ఉన్నదని అన్నారు. సిరిసిల్ల మంచిర్యాల నిర్మల్ పెద్దపెల్లి కరీంనగర్ జిల్లాల నుండి వ్యవసాయ అవసరాలు, మార్కెటింగ్ నిమిత్తం ఎంతోమంది ఇక్కడకు వస్తుంటారని అన్నారు. అందువల్ల వైద్యపరమైన అవసరాలు జగిత్యాల జిల్లాలో ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 3 జాతీయ రహదారులు ఈ జిల్లాలోని కలుస్తాయని, బస్టాండ్ కు దగ్గరగా, కాలినడకల చేరుకునే విధంగా మెడికల్ కాలేజీ స్థలాన్ని ఎంపిక చేస్తామని తెలిపారు. 15వ ప్రణాళిక సంఘం నిధుల్లో నుండి జగిత్యాల జిల్లాకు 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ కేంద్రాలు ఇదివరకే మంజూరు చేయించానని మంత్రికి వివరించారు. అయినప్పటికీ జగిత్యాల జిల్లా అవసరాల దృశ్య అర్బన్ ప్రాథమిక కేంద్రాలు మరిన్ని మంజూరు చేయాలని కోరారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అంబులెన్సులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు.కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రిగారికి విన్నవించారు అందులో మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగ్ త్వరగా పూర్తిచేయాలని కోరారు ఈ విషయాన్ని అసెంబ్లీలో పలుమార్లు విన్నవించానని పేర్కొన్నారుమెట్ పల్లి పట్టణంలో ఒక మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మించాలని కోరారు..కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కాన్ మిషిన్ ఏర్పాటు చేయాలని కోరారు.. కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తయి నెలలు గడుస్తున్న అందులో వైద్యుల కొరత ఉన్నందున వైద్యులను నియమించాలని కోరారు..

మల్లాపూర్,ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి, కోరుట్ల నాలుగు మండలాలకు అంబులెన్సులు కావాలని తెలిపారు.. కోరుట్ల పట్టణంలో గల వంద పడకల ఆసుపత్రిలో అవసరమయ్యే పరికరాలను త్వరితగతన అందజేయాలని కోరారు.. కోరుట్ల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవనలను త్వరగా పూర్తి చేయాలని కోరారు..ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత డిఎం అండ్ హెచ్ ఓ డా. ప్రమోద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఖాద్రి జి జి హెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. సుమన్, జిల్లా కు చెందిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ఫలితాలలో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం







కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :

ఎప్‌సెట్2025 ఇంజనీరింగ్, అగ్రికల్చర్,ఫార్మసి ఫలితాలలో కరీంనగర్ "అల్ఫోర్స్" విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారనీ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ అల్ఫోర్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన ఫలితాల వివరాలు వెల్లడించారు.అందులో బి.వర్షిత్ 203, అదిబా పిర్ధోజ్ 206, యమ్. ప్రణీత్ 250, కె. మనోజ్ కుమార్ 286, బి.శ్రీనిత్య 296, జి. కౌషల్ ప్రియ 339, జి. రిషిత 438, జె. అనుష 447, కె. అర్చన 485, యమ్.డి. అబ్దుల్ జిషాన్ 551, సి. హెచ్. శ్రీనిది 567, కె. విరేంద్ర ప్రసాద్ 572, యమ్. రోహిత్ రెడ్డి 606, అబుఉ మేర్ 614, హాస్నమహవిష్ 639, పి. శ్రీనిత్యరెడ్డి 704, కె.శ్రీరామ్చరణ్ 732, కె. హాసిని 735, రాంసకోరిన్ 738, డి. సుమగ్జయ 752, ఎల్. శరణ్య 762, జి. సింధు 763, బి. అభిజ్ఞ 801, జె. వామిక 807, వి. అక్షయ్ 831, డి. హరిశంకర్ 838, బి. భువనకృతి 839, ఏ. శశిప్రితమ్ 853, కె. సాయిశ్రేయాన్రెడ్డి 908, వి. హృషికేష్ 920, మహ్మద్ సప్రోజ్ 927, కె.గాయత్రి 992, ఏ.శ్రీనిజరెడ్డి 997 వ ర్యాంకు సాధించారనీ తెలిపారు.33 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషమన్నారు.72 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 105 మంది విద్యార్థులు 3,000లోపు ర్యాంకులు, 192 మంది విద్యార్థులు 5,000ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని వివరించారు.తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని అన్నారు.. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటీ(మెయిన్) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించిందన్నారు. 461 మంది విద్యార్థులు ఐఐటీ(అడ్వాన్స్డ్)కు అర్హత సాదించడం మరో సంచలనమన్నారు.

పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ,విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుందన్నారు.రాబోయే ఐఐటీ(అడ్వాన్స్డ్), నీట్ ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందనిఆశాభావం వ్యక్తం చేశారు.ఎప్‌సెట్ 2025 ఫలితాలలో ర్యాంకులు సాదించిన "అల్ఫోర్స్" చిన్నారులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# బాధ పడుకుర్రి.. మహేష్‌ను ఇండియాకు రప్పించి.. అన్ని విధాలా ఆదుకొనే బాధ్యత తీసుకుంటా...

(మొదటి పేజీ తరువాయి..)

ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ సౌదీ అరేబియా దేశంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్ తో వీడియో కాల్ లో మాట్లాడి, అధైర్య పడొద్దని, అండగా నేనుంటా అంటూ మహేష్ కు ధైర్యం చెప్పారు.మనోళ్ళను పంపించి నీకు అండగా ఉండే విధంగా అన్ని రకాలుగా చూస్తానని మహేష్ కు తెలిపారు.సొంత ఖర్చులతో ఇండియాకు రప్పిస్తానని మహేశ్ కు భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చుల పరంగా మహేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోడానికి ముందుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.కేటీఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు..

# మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి

**పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభల కరపత్రం ఆవిష్కరణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత కోరారు. ఈ నెల 14న కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో జరుగనున్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని పెద్దపల్లిలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాసభ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ రావు ప్రసంగిస్తారని, ఈ సభకు పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షత వహిస్తాడని తెలిపారు. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మేధావులు ప్రజాస్వామ్యవాదులు హక్కుల సంఘాలు, మావోయిస్టు పార్టీ రెండు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు తాము సిద్ధమని, ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తామన్నారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆర్ఎస్ కెసిఆర్ చర్చలకు సమ్మతమని కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. దేశంలోని వామపక్షాలు, ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కోరారు. అదేవిధంగా కరీంనగంర్‌లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలలో ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు నార వినోద్, ఈసి మెంబర్స్ బండారి రాజలింగయ్య, నక్క సత్యనారాయణతోపాటు బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య, టి.సత్యనారాయణ, పులిపాక రవీందర్, బండి శంకర్ గౌడ్, పోగుల శేఖర్ తదితరులున్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి, స్తంబోద్భవ ఉత్సవాలు

**ఇంత పెద్ద వేడుకకు అందుబాటులో లేని ఆలయ ఎండోమెంట్ అధికారులు..**

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో స్వామివారి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి స్తంభోద్భవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామివారి స్తంబుద్భవ కార్యక్రమానికి స్వామివారిని ప్రత్యేక అలంకారణలో ముస్తాబు చేసి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి నామస్మరణ చేస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజాది కార్యక్రమలు ఆలయ ప్రధాన అర్చకులు పెద్ద సంతోషాచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందుబాటులో లేని ఎండోమెంట్ అధికారులు.. నరసిం హస్వామి జయంతి కార్యక్రమం చాలా పెద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ కార్యక్రమం ఏర్పాట్లు చేయ డానికి ఆలయానికి సంబం ధించి ఎండోమెంట్ అధికారులు అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఆలయ అటెం డర్ వెంకటేష్ అన్ని తనై జయంతి కార్యక్రమాలను నిర్వహించరు.



ఆలయానికి సంబంధించి ఈవో మరో మూడు ఆలయాలకు బాధ్యుడిగా ఉండటంతో అందుబాటులో లేకపోవచ్చు కానీ ఆలయానికి ఉన్న ఒకే ఒక అధికారి జూనియర్ అసిస్టెంట్ కూడా అందుబాటులో లేకపోవడం ఏంటని సామాన్య భక్తులు ప్రశ్నిస్తున్నారు. బీర్పూర్ ఆలయానికి అందుబాటులో ఉండాల్సి న జూనియర్ అసిస్టెంట్ వేరే చోట డ్యూటీలో ఉండటం ఇంత పెద్ద జయంతి కార్యక్రమం నిర్వహించడనికి ఆలయ అటెండర్ పైన బాధ్యతలు వదిలివేయటం ఏంటి అని సామాన్య భక్తులు ప్రశ్ని స్తున్నారు. ఏది ఏమైనా స్వామి వారి జయంతి కార్యక్రమాల్లో ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నప్పటికీ ఇప్పుడిప్పుడే దినదినాభివృద్ధి చెందుతున్న నరసింహ స్వామి ఆలయానికి ఎండోమెంట్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్, ఇతర ఆలయ అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉండే విదంగా నియమించాలని బీర్పూర్ మండల ప్రజలు నరసింహస్వామి భక్తులు కోరుతున్నారు.

# బీట్ ఆఫీసర్ పై దాడి

## -ఒకరిపై కేసు నమోదు

చందుర్తి,మే11: ప్రభాతవార్త:

అక్రమంగా కలపను తరలిస్తున్న వ్యక్తిని అడ్డుకున్న అటవీశాఖ అధికారిపై ఓ కలప స్మగ్లర్ దాడి చేసిన సంఘటన చందుర్తి మండలం దేవుని తండాలో శనివారం జరిగింది. చందుర్తి ఎస్సై అంజయ్య కథనం ప్రకారం దేవుని తండా చెందిన అజ్మీరా తిరుపతి అనే వ్యక్తి సనుగుల అటవీ ప్రాంతం నుండి కలపని తరలిస్తుండగా బీట్ ఆఫీసర్ బాలకృష్ణ అడ్డుకోవడంతో తిరుపతి అటవీశాఖ అధికారిపై దాడికి పాల్పడ్డాడు. బీట్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మల్లికార్జునస్వామి కళ్యాణానికి హాజరైన బీసీ కమిషన్ మెంబర్

జనగామ రూరల్, మే 11 ప్రభాతవార్త :

శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ హాజరయ్యారు. ఆదివారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ బస్వరాజ్ మల్లేశ్ నివాసంలో ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఉడుత రవియాదవ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద బాలుడు పడి మృతి

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద బాలుడు పడి మృతి చెందిన సంఘటన ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పందుల మహేష్ (17) అనే బాలుడు అదే గ్రామానికి చెందిన నిమ్మల కుమార్ అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్‌పై కూర్చొని ఉన్న సమయంలో కుమార్ ట్రాక్టర్‌ను మూవ్ చేస్తుండగా, ట్రాక్టర్‌పై నుంచి ప్రమాదశాత్తు కింద పడి పోవడం, ఆపై బాలుని మీద నుంచి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని సోదరుడు పందుల శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# కారు ఢీకొట్టిన ఘటనలో యువతి మృతి

## -మరొకరికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం

చిగురుమామిడి, ప్రభాత వార్త :





చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో ఆదివారం రోజున సాయంత్రం సమయం సాయిశ్రీ గార్డెన్ ముందు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ఓ యువతిని కారు ఢీకొట్టిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో అస్పట్రలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సుందరగిరి గ్రామ శివారులోగల సాయిశ్రీ గార్డెన్ లో వివాహం నిమిత్తం వచ్చి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యే నేపథ్యంలో జగిత్యాల కు చెందిన యువతి మోనిక రోడ్డు పక్కకు బస్ కోసం ఎదిరి చూస్తూ నిల్చున్న క్షణం లో హుస్నాబాద్ నుండి వేగంగా, అజాగ్రత్తగా, నిరక్ష్యంగా డ్రైవ్ చేసుకుంటూ వస్తున్న టీ ఎస్ 02 ఈ జెడ్ 9907 నెంబర్ గల కారు యువతిని ఢీకొట్టడం తో యువతి అక్కడికక్కడే తల పగిలి చనిపోయింది. పక్కనే ఆగి పార్క్ చేసి ఉన్న మరో బైక్ ను కూడా సదరు కారు ఢీకోట్టడంతో పెద్దపల్లి కి చెందిన ఆ బైక్ యువకుడికి తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ అస్పత్రి కి పంపించినట్లు తెలిపారు. మృతురాలి, తీవ్ర గాయాలైన పెద్దపల్లి యువకుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నదని, బాధితుల నుండి ఇంకా ఫిర్యాదు అందలేదని చిగురుమామిడి ఎస్సై లు శ్రీనివాస్, జగదీశ్వర్ లు తెలుపుతున్నారు. ప్రమాదానికి కారకులైన కారు డ్రైవర్ ఇంకా అందులో ఉన్నవారు పరారీలో ఉన్నట్లు తెలిసింది. సంఘటన స్థలాన్ని సీఐ సదన్ కుమార్ సందర్శించి ఘటనకు సంబందించిన కారణాలపై ఆరా తీశారు.

# అదుపు తప్పిన గ్రానైట్ లారీ

## - తప్పిన పెను ప్రమాదం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ అవుట్ గేటు వద్ద బస్టాండ్ నుంచి బయటికి వస్తున్న బస్సును తప్పించబోయి ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని గ్రానైట్ లారీ ఢీకొంది. శనివారం అర్ధరాత్రి తర్వాత సుమారు రెండు గంటల సమయంలో బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్సు బయటకు వస్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న గ్రానైట్ లారీ బస్సును తప్పించబోయి ఆర్టీసీ బస్సులు వెనుక నుండి, పక్కనున్న కరెంటు స్తంభాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో బస్సులో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నారు వారికి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అధిక బరువుతో వేగంగా వస్తున్న గ్రానైట్ లారీ ఢీకొన్న సంఘటనతో ఆదివారం బస్ స్టాండ్ కు బస్సులు రావడానికి పోవడానికి తీవ్రంగా ఇబ్బంది అయింది. ఆదివారం సాయంత్రం గ్రానైట్ లారీని అక్కడి నుండి పోలీసులు క్రేన్ల సహాయంతో తరలించారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

మేడిపల్లి, ప్రభాతవార్త :



ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన ఒబ్బుల లావణ్య కు 3 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరి కాగ ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు..వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు ఏసుగు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయెల్, ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి, లాజర్ ప్యాక్స్ చైర్మన్ గద్దం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు బొంగోని రాజగౌడ్, ఉరుమడ్ల నర్సయ్య, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ డప్పు ప్రేమ్ సాగర్., సీనియర్ నాయకులు సాయిని గంగా రెడ్డి, చెట్పెలి రాజేశ్వర్, మార్గం నర్స రెడ్డి, శ్రీనివాస్, ధోనిపాల శంకర్, యూత్ నాయకులు మార్గం నవీన్ మధుకర్, రాజు పాల్గొన్నారు.




## మేడిపెల్లి బీజేపీ మండల అధ్యక్షులు గా చిట్యాల సురేష్

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి భారతీయజనతా పార్టీ మండల అధ్యక్షునిగా చిట్యాల సురేష్ ఎన్నికయ్యారు. ప్రజల ఆశీస్సులు, చేసే ప్రతీ పనిలో పట్టుదల, చేపట్టిన ప్రతీ పనిలో విజయం, చేయబోయే పనిపై ప్రత్యేక శ్రద్ధ ఇవన్నీ కలిసి అందరిని కలుపుకు పోయే స్వభావం, పార్టీ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ వారి పట్ల గౌరవం అన్నీ కలిసి అతి తక్కువ వయసులోనే మేడిపల్లి బీజేపీ మండల ప్రెసిడెంట్ గా ఎన్నికైన చిట్యాల సురేష్ ను పలువురు బిజెపి నాయకులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పల్లె గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తుందని, అందుకు నిదర్శనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అని అన్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో త్వరలోనే బిల్లులకు సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, అన్నం అనిల్, బలిజ రాజారెడ్డి, కొంతం నవీన్, ఎల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాల్లో కార్తికేయకు రాష్ట్రస్థాయి ర్యాంకు

కోరుట్ల, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ 2025 ఫలితాల్లో పిఆర్బిఎం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంజనీరింగ్ విభాగంలో దొంతుల కార్తికేయ 3969 ర్యాంకు సాధించి కోరుట్ల నియోజకవర్గం లోని అత్యుత్తమ ర్యాంకు, కుంబ అంజుం 7353, మహమ్మద్ యూసఫ్ 8133, జైనబ్ 11329 ర్యాంకులు పొందాడు. ఎంసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## మేడిపెల్లి బీజేపీ

## సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

కోరుట్ల,ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు, పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు.కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు.కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్, ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్, ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్, నల్ల రాజు, కోశాధికారి భాస రాజ్ కుమార్, అల్లే అశోక్, ఆడెపు రాజు, అవధూత ప్రకాష్, రాంపల్లి మహేష్, కటకం వినోద్, అందె లక్ష్మీ రాజం, గోనె ప్రతాప్, గుద్దేటి నారాయణ, గుద్దేటి గణేష్ మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలను గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. అనంతరం డివైసిఎంఒ డాక్టర్ అంబికను హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చిప్ప లలిత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్సులు తదితరులున్నారు.

# క్రీడలతో నూతన ఉత్సాహం

**ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్**

**గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ పోటీలు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రోజూ వారి జీవితంలో క్రీడలతో నూతన ఉత్సాహం వస్తుందని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2, 11వ గనులలో పని చేస్తున్న యువ ఉద్యోగులకు ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఇన్‌ఛార్జి సిర్ర మల్లికార్జున్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ప్రారంభించారు. పోటీలకు ముందు ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులకు జిడికె 11వ ఇంక్లైన్‌ఐటియుసి గని ఇన్‌ఛార్జి సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేష్‌ల ఆర్థిక సహకారంతో వారికి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులను ఎల్లా గౌడ్ అభినందిస్తూ భవిష్యత్తులో సింగరేణి ద్వారా మరిన్ని క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఎఐటియుసి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యువ కార్మికులు సెలవు రోజుల్లో విశ్రాంతి తీసుకోకుండా క్రికెట్ పోటీల్లో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. వేసవి ఎండలను లెక్క చేయకుండా కార్మికులు స్వయంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, సింగరేణి ఆర్జీ 1 స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, ఎఐటియుసి నాయకులు పొన్నాల వెంకటయ్య, చెప్యాల భాస్కర్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, జాన్ కెన్నెడీ, ఏవిఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ నగర్‌లో వన్ నేషనల్ వన్ ఎలక్షన్‌పై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:



వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై ఎన్టీపీసీ కృష్ణ నగర్‌లో గల బిజెపి నాయకులు బుర్ర నరేష్ గౌడ్ నివాసంలో ఆదివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా ఇన్‌ఛార్జి సామారపు లావణ్య హాజరై మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల ఖర్చు తగ్గుతుందని, దేశంలోఆదాయం పెరుగుతుందని తెలిపారు. అనంతరం మదర్స్ డే సందర్భం గా కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సప్పనాగరాజు, బుర్ర నరేష్ గౌడ్, పొన్నం ప్రశాంత్, గోపాల్, బాగాల స్వామి, శ్రీనివాస్, లాగిశెటి రవి, గుడెపు రాజయ్య, బుర్ర లత, మోనిక, జ్యోతి, దేవి, జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దామోదర రాజనరసింహాను సన్మానించిన కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వగృహం ఇందిరా భవన్లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజా, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లి నర్సయ్య, యువజన కాంగ్రెస్ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు చిట్యాల సందీప్,మోహన్ రావు పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాజర్ల రాజయ్య తదితరులున్నారు.

# బీర్‌పూర్ గ్రామ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతంఅంటున్న పూర్వ విద్యార్థులు**

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల లోనీ పూర్వ విద్యార్థులు తమ చిన్నప్పుడు కలిసిమెలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థు లు బీర్పూర్ గ్రామం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో 2008-2009 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి మిత్ర బృందం . చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆటపాటలతో ఆనందోత్సాహాలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మొట్టమొదటగా సరస్వతి పూజతో ప్రారంభించి చిన్నప్పటికి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రారంభించారు. గతంలో వారు చదువుకున్న పాఠశాలలో వారికి విద్యా బోధన అందించిన ఉపాధ్యాయులతో కలుసుకొని విద్యార్థి దశలో ఉన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వారందరూ వివిధ రంగాలలో స్థిరపడగా, వారికి విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించారు. సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్నేహమేర జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాటి చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు ప్రేమతో పలకరించుకుంటూ గత స్మృతులతో మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ గత జ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి ఆటపాటలు చిలిపి పనులు ఆనాటి ఆనందం ఎప్పుడు జీవితంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు. తమ తోటి మిత్రులు ఎవరెవరు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని వారి జీవితంలో జరుగుతున్న అనుభవాలను ఒకరికొకరు ప్రేమతో పంచుకుంటూ చిన్ననాటి మిత్రులందరికీ ఎక్కడ ఉన్నా ఆనందంగా ఉండాలని అందరం ఇలా కలుసుకోవడం మరుపురాని జ్ఞాపకం అని జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆనందాలలో ఈరోజు జరుపుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం మర్చిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని తెలిపారు. చిన్ననాడు తమకు విద్య బోధనలో నేర్పించిన గురువులకు తమ ఈ స్థాయిలో నిలబడటానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ మళ్లీ అవకాశం ఉంటే ఇలాంటి ఆనందకరమైన కలయికతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకుందామని చెప్పుకున్నారు.



## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై మంత్రికి వినతిపత్రం

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సి.హెచ్.సి నుండి గత 8 సంవత్సరాల క్రితం వైద్య విధాన పరిషత్ పరిధిలోకి చేర్చగా అందుకు తగ్గ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు కావలసిన సదుపాయాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మాజీమంత్రి జీవన్ రెడ్డి సమక్షంలో రాయికల్ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత, సిబ్బంది కేటాయింపు, పరికరాల ఏర్పాటు, భవన సదుపాయం, మౌలిక వసతులు, మరమ్మత్తులు వంటి సమస్యలపై మంత్రికి నాయకులు వివరించారు. రాయికల్ మున్సిపల్, మండల పరిధిలో పెరిగిన జనాభా కనుగుణంగా వైద్య సేవలు అందలేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వైద్య విధాన పరిషత్ పరిధి స్థాయికి తగ్గ హోదా, వైద్య సేవలతోపాటు ఆస్పత్రికి నిధుల కేటాయింపు, ఆధునీకరణ చేపట్టాలని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, తలారిరాజేష్, కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్, ప్రసాద్, జలపతి, సాగర్, సంతోష్, బాలరాజు, ఎంబారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సమీకృత వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష సమావేశానికి కలెక్టరేట్ విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ , టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ని ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్ మ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ I ఏరియాలోని డిపార్ట్‌మెంట్లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

గుర్తింపు సంఘం డిపార్ట్‌మెంట్ల బాధ్యులు సయ్యద్‌సోహెల్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని డిపార్ట్‌మెంట్లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని గుర్తింపు సంఘం డిపార్ట్‌మెంట్ల బాధ్యులు సయ్యద్ సోహెల్ విజ్ఞప్తి!! చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్జీ 1లోని డిపార్ట్‌మెంట్లలోని వివిధ విభాగాలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ముఖ్యంగా ఏరియా వర్క్‌షాప్, సిహెచ్‌పి 1లో టెక్నిషియన్లు, సూపర్ వైజర్‌ల కొరత చాలా ఉందని, దీంతో ప్రస్తుతం పని చేస్తున్న వారిపై తీవ్ర భారం పడుతుందని తెలిపారు. గతంలో గుర్తింపు సంఘం విజ్ఞప్తి మేరకు సిహెచ్‌పి 1లో కొంతమంది టెక్నిషియన్లు, సూపర్ వైజర్లను నియమించేందుకు ఆర్జీ 1 జిఎం ద్వారా ఉత్తర్వులు వెలువడ్డాయని, కానీ అవి ఇప్పటి వరకు కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకొని సిహెచ్‌పి 1లో ఇప్పటికే వెలువడిన ఉత్తర్వులు వెంటనే అమలు పరుస్తూ వివిధ డిపార్ట్‌మెంట్ విభాగాలలోని ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

## నరసింహ స్వామికి వెండి కిరీటం బహుకరణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నల్లగొండ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ మ్నరసింహస్వామి వారి జయంతి సందర్భంగా స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి డాక్టర్ లక్ష్మీ మ్నారాయణ ఆండాలు కరీంనగర్ వాస్తవ్యులు సుమారు 7 కిలోల వెండి శేషపడిగ కిరీటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి వెంకన్న, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణలో భాగంగా జగిత్యాల పట్టణంలోని తహశీల్దార్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట. మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య గారు నక్క జీవన్ మాజీ ఎంపీపీ రమేష్ బాబు , నాయకులు బొల్లి శేఖర్ , గిరిధర్ , నక్క విజయ్ , అభి ,యువజన నాయకులు స్వామిరెడ్డి గుండ మధు సంఘ నాయకులు పాల్గొన్నారు .

## శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ఘనంగా ధనలక్ష్మి కళ్యాణం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవముల భాగంగా నాల్గవ రోజు ఆదివారం ఉదయం శ్రీ ధన్వంతరి ధనలక్ష్మి మ్ అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవము ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షి ంచిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి అన్నప్రసాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్‌ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజ వొడ్నాల శ్రీనివాస్, వడ్లగట్ట శంకర్, గట్టురాజేందర్. భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులుచిలుకముక్కునాగరాజు, చిలకముక్కు విష్ణుపాల్ జయశ్రీ, అన్నపూర్ణ, వోడ్నాల సునీత, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

మంగపేట మే11, ప్రభాత వార:

మంగపేట మండలం లోని ఇరవై ఐదు గ్రామ పంచాయతీలలో నివసిస్తునటువంటి ఎస్సి ఎస్టీ కులాకు నిరుపేదలను గుర్తించి ఇండ్లు లేని వారికి రాజకీయ జోక్యం లేకుండా అధికారులు ఫీల్డ్ సర్వే చేసి ఇండ్లు కేటాయించాలి మరియు రేకులు వేసుకొని గోడలవలే భరకాలు కట్టుకొని కుటుంబాలు నివసిస్తునటువంటి వారికి మాత్రమే ఈ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ స్పందించి మంగపేట మండలం లోని మంగపేట మండల కేంద్రం లో దళిత గిరిజన నాయకులు హాజరైనారు.

## అగ్నివీర్ మురళి నాయక్ కు అశ్రునివాళి

మల్హర్ రావు, మే 11, ప్రభాతవార్త



మండలంలోని అన్సన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆధ్వర్యంలో దేశం కోసం,ధర్మం కోసం,దేశ రక్షణ కోసం,భారతదేశ పౌరుల స్వేచ్ఛ కోసం,నమ్ముకున్న సిద్ధాంతం కోసం,దేశ ప్రజల రక్షణే తన లక్ష్యంగా బోర్డర్ పై సేవలు అందిస్తూ శుక్రవారంతెల్లవారుజామున భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర భరతమాత సైనికుడు మురళి నాయక్ కు ఆశ్రునివాళులు అర్పిస్తూ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించారు. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త

దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం మండల నాయకులు బొడిగె సమ్మయ్య అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు దేశవ్యాప్తంగా మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను రైతు సోదరులందరు పాల్గొని జయప్రదం చేయాలని రైతుబంధు పోస్టర్ను విడుదల చేశారు.



అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ పోరాటం చేస్తున్నటువంటి రైతులను అణిచిపెట్టి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేటువంటి విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం విధానాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, మేరకుర్తి సారయ్య, గిరవైన సాంబయ్య, బొడిగ నారాయణస్వామి, కత్తి సమ్మయ్య, బొడిగ కోటి, బొడిగ సిద్దు, గుండేటి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఖానాపురం, మే 11, ప్రభాతవార్త



మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆ కుటుంబానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ల జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్ల బిక్షంరెడ్డి, ఎర్ల వీరస్వామి, ముదుసు స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

### -అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త



ముదిరాజ్ కులస్తులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని హక్కుల సాధనకు ఉద్యమించాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మెప జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభలో ముదిరాజ్‌లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. అలాంటి వారు కుల వృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేటికి ఎంతో మంది పేదరికంలోనే ఉన్నారన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు సహకరించాలన్నారు. సమస్యల సాధనకు తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం జరిగిన శుభకార్యంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, తాడెం రామచంద్రు, సాదనబోయిన అశోక్, నూనె రంజిత్, అల్లాడి రాజు, కాట శ్రీనివాస్, కాటబోయిన సందీప్, దేనబోయిన అనిల్, పిట్టల జయప్రకాష్, దేవేందర్, ప్రభాకర్, రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాది


చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త



పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాదిలాగా పనిచేస్తారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీడిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య వినోద్, భూక్య మురళి, భూక్య రాకేష్ భూక్య నవీన్, భూక్య గణేష్‌తో పాటు మరికొంత మంది భూక్య హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారందరికి రాణా ప్రతాప్‌రెడ్డి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు దేశ సమైఖ్యతకు పాటుపడుతుందన్నారు. ఇందుకు యువకులు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల హైస్కూల్‌లో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త



పట్టణంలోని గురిజాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు తనకు చదువు చెప్పి విద్యా బుద్దులు నేర్పి తమ అభివృద్ధికి దోహదపడిన గురువులను పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గురువులతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అందరు ఇరవై రెండు సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, సుదర్శన్, ఆనందం, బాబురావు, విజయరాణి, రూపమణి, పూర్వ విద్యార్థులు లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, సొసైటి డైరెక్టర్ ఎర్ల రవీందర్, నాగరాజు, ముత్యాల శ్రీనివాస్, అన్న రాజశేఖర్, పల్లాటి రమేష్, రాజులపాటి అంజన్, గోవిందు కోటి, ఆరె ప్రభాకర్ మర్ద శ్రావణ్, అజ్మీర శ్రీనివాస్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయి

పర్వతగిరి, మే 11, ప్రభాతవార్త



బాలసంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సౌమిత్ర లక్ష్మణాచార్యులు అన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని కల్లెడనందు కొలను వెంకటేశ్వరస్వామి సన్నిధిలో 15 రోజుల నుండి నిర్వహిస్తున్న బాల సంస్కార్ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడానికి బాల సంస్కార్ కార్యక్రమాన్ని పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి, సహృదయ సేవాసమితి, కల్లెడ కొలను వెంకటేశ్వరస్వామి సేవక బృందం ఆలయ నిర్వాహక బృందం ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు త్రికరణ శుద్దిని పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు. దేశ భక్తి ఏకాగ్రతను పెంపొందించుకునే విధంగా తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, శ్రీరామకృష్ణ సేవా సమితి బాధ్యులు చింతపట్ల సురేందర్రావు, చిదురాల వేణుగోపాల్, జూపూడి రఘు, సేవా సమితి సభ్యులు ప్రతాప్, అనిల్, వినిత్, వెంకటేశ్వరస్వామి నిర్వాహక బృందం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రిపై లంబాడోళ్ళ లడాయి: మోతిలాల్ నాయక్

లక్ష్మీదేవిపల్లి, మే 11 - (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబాడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. త్వరలో కొత్తగూడెంలో వేలాది మందితో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్లకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్లో ఓ గిరిజనుడి ఇంటి ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ అక్కడ కొంతమంది దాడులకు దిగుతున్నారని చెప్పారు. అంబేద్కర్ మహనుభావుడి విగ్రహ ఏర్పాటుకు కులాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని తెలిపారు. అలాగే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పేరుతో గిరిజన తండాల పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం లేకుండా చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే పోడు భూములపై మొదటి సంతకం చేస్తామని చెప్పిన హామీ ఏమైందని దేవా చేశారు. జిల్లాలోని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అగ్గిపుట్టిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నందిని భాయ్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, రాష్ట్ర విద్యార్థి భాగం బోడ శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు దేవీలాల్ నాయక్, నాయకులు సీతారాం నాయక్ శంకర్ నాయక్, పురి సింగ్ నాయక్ కృష్ణమూర్తి నాయక్, రేవంత్ నాయక్, సాగర్, శిరీష భాయ్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే కవ్వంపల్లి మొక్కులు

ఇల్లంతకుంట ప్రభాత వార్త:

వర్షాకాలంలో విస్తారంగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆకాంక్షి ంచారు.ఆదివారం ఇల్లంతకుంట,రామోజీపేట గ్రామాల్లోని పెద్దమ్మ తల్లి దేవాలయాల్లో జరిగిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రానున్న వర్షాకాలంలో విస్తారంగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని, రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.పెద్దమ్మ తల్లి గుడి ఆవరణలో సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన వివాహ శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి,ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి వెంకటరమణారెడ్డి, ఎలగందుల ప్రసాద్,పసుల వెంకట్, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, చిక్కుడు సత్యం,చొప్పరి భూమయ్య, బదుగు లింగంతో పాటు గుడి పెద్దలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ సరికాదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్తాజీవ్

యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి సిబిల్ స్కోర్ విధించడం సరికాదని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు.మండల కేంద్రములో ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టడం బాగుందన్నారు. కానీ నిరుపేద యువత ఇప్పటికే లక్షల మంది దరఖాస్తులు చేశారని సూచించారు. ప్రభుత్వం బ్యాంకుల్లో సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం సరి కాదన్నారు. లక్షల మంది పేద ప్రజలను మోసం చేస్తూ, నిరుపేద యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అందకుండా పోతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి కల్పించాలని



డిమాండ్ చేశారు.లేనియెడల రాజకీయ పార్టీలకు అతీతంగా యువతను, ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బహుజన ఉద్యమ కారుడు ఏనుగుల లింగన్న, మండల యువజన సంఘాల జేఏసీ కన్వీనర్ మామిడి విజయ్ పాల్గొన్నారు.

# ప్రజల్లో పార్టీ ప్రాబల్యం తగ్గిందనే సేనాల పేరుతో కొత్త దుకాణం

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని యూత్ కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగల రాజు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు.ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రి బస్సు ప్రయాణం,రెండు లక్షల రుణమాఫీ వంటివి కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని అన్నారు.పది సంవత్సరాలు పాలించి రైతు రుణమాఫీ చేయనీ బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో సేనల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు అని అన్నారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చుక్క శేఖర్,




మండల యూత్ అధ్యక్షులు ప్రశాంత్, హుమెన్ రైట్స్ అధ్యక్షులు గుగ్గిళ్ళ భారత్, సోషల్ మీడియా అధ్యక్షుడు చోటు, సోషల్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు గుగ్గిల అభినయ్,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎడ్ల తిరుపతి,భాను,యోగి,వినోద్,దేవదాస్,ప్రశాంత్,చందు,మణి, తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి 21వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారము వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారి అభిషేకము, కలశ స్థాపన, పుణ్యావచనము, తదితర ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితుల మంత్రోత్స వాలతో స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్స వం అనంతరం సాయంత్రము స్వామివారి రథోత్స వం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్స వంలో పాల్గొని మంగళహారతులు కట్నం కానుకలు సమర్పించి



స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మురళి, కృష్ణమూర్తి, పనింద్ర చార్య, సత్యనారాయణ చార్యులు కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్స వ పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

ఇల్లంతకుంట,ప్రభాతవా౨

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మండలములోని పెద్దలింగాపూర్ లో వాహనాల తనిఖీల్లో భాగంగా ఆదివారం డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందిపై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురి అవుతారని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రమాదాలకు గురైన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు.సరైన పత్రాలు లేని వాహనాలను వినియోగించరాదని పేర్కొన్నారు.ప్రజల కోసం పోలీసులు పని చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్స వ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మాతృ దినోత్స వ పురస్కరించుకొని వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లువారి నర్సా గౌడ్ అనురాగం ఆత్మీయుల మధ్య ఆశ్రమంలోని వృద్ధులకు అన్ని తానై పండ్లు బ్రెడ్లు అందించారు. ఎంత ఎదిగినా మన ఊపిరి ఉన్నంతవరకు అమ్మను చిన్న చూపు చూడడం, పట్టించుకోకపోవడం అవమానపరచడం వంటి ద్వారా అమ్మ మనస్సును కృంగదీయడం మానవధర్మం కాదన్నాడు.

# సిరిసిల్ల వార్త

## కార్యకర్తలతో కలసి వివాహ శుభకార్యాలకు హాజరైన కే కే

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని బంజరు గ్రామంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రవి నాయక్ అన్న కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్చార్జి కే కే మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్,వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్ యాదవ్,వీర్నపల్లి ఏ ఎం సి డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షులు పెదతానపెల్లి చంద్రమోళి,మండల ధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్, మండల యువజన విభాగం మండల అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్, బంజేరు గ్రామశాఖ అధ్యక్షులు ఏ ఎం సి డైరెక్టర్ వర్షపల్లి దేవయ్య,ముస్తాబాద్ మండలం పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మండల సీనియర్ నాయకులు భూక్య సంతోష్ నాయక్,పని శివరామకృష్ణ,భూక్య గజన్ లాల్,జోగుల కాంతయ్య, గుగులోతు లచ్చిరాం, గుగులోతు హరిలాల్,తులసిరాం,స్థానిక ఎస్సై ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని పలు శుభకార్యాలలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు.ఆదివారం బిఆర్ఎస్ నాయకుడు మామిడాల రమణ కొడుకు వివాహానికి మాజీ మంత్రి కేటీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శాంతినగర్ లోని అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి కొడుకు ఇటీవల వివాహం జరగగా ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లాలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మాజీ కౌన్సిలర్ అరుణ, టిఆర్ఎస్ నాయకుల కూర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు బియ్యం వితర

ఇల్లంతకుంట ప్రభాతవార్త

పొత్తూర్ గ్రామంలో దామెర కనుకవ్వ, జవహర్‌పేట గ్రామంలో పల్లె అందయ్యలు గత కొద్ది రోజుల క్రితం అకస్మాత్తుగా మరణించగా బీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు.పేద ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎల్లప్పుడు అండగా ఉంటూ సాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టెముక్కుల శేఖర్,జెరిపోతుల అనిల్, బత్తుల ఎల్లయ్య,అనిల్, దామెర రాజయ్య,మల్లేశం, జెట్టి తిరుపతి,బాలకనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతులు అధైర్యపడవద్దు**
**రంగు మారినా, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు. తడిసిన ధాన్యంపై ఉప్పు నీళ్లు చల్లితే ధాన్యం రంగు మారకుండా, గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని, రైతులు ఈ చిట్కా పాటించాలని సూచించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందని అన్నారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని, తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని, ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యా న్ని కొనుగోలు చేస్తామని, రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు.



కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు, మాజీ చైర్మన్ జడల సురేందర్, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, అమ్రేశ్, పాగాల శ్రీకాంత్,మసూద్, నదీం ఉన్నారు.

# పవర్ లిఫ్టింగ్ విభాగంలో పతకాలు సాధించిన ఇరువురు క్రీడాకారిణిలు

**-ఒకరు బంగారు పతకం, మరొకరు సిల్వర్ పతకం**

ధర్మపురి,ప్రభాతవార్త:





ఉత్తరాఖండ్ లో నిర్వహిస్తున్న ఏసియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో ధర్మపురి మండలానికి చెందిన ఇరువురు క్రీడాకారిణిలు విజయం సాధించి పతకాలు గెలుచుకున్నారు.ధర్మపురి పట్ట ణానికి చెందిన శ్యాంరావ్ ఐశ్వర్య 52 కిలోల కేటగిరి పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి గెలుచుకొని, గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పూజిత 76 కిలోల కేటగిరికి సంబంధించి పోటీల్లో పాల్గొని రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది.ప్రస్తుతం వీరిరువురు కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.వీరికి గత కొన్ని సంవత్సరాల నుండి మగ్గిడిలోని ఆదర్శ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తమ్ముడి రాజేందర్ ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు.సదరు క్రీడాకారిణిల విజయం పట్ల ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్ తో పాటు స్థానికులు అభినందించారు.

# నన్నుగన్న నా తల్లి నీకు వందనం

**- తల్లి కాదు... ఆమె యోధురాలు....**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఈ సృష్టిలోని 3 కోట్ల జీవరాశులకు ఆది, పునాది అమ్మె... దేవుడే లేడనే మనిషి ఉన్నాడు.... అమ్మె లేదనే వాడు అసలే లేడు అని ఆనాడే ఒక కవి చెప్పారు. ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఎక్కడ చూసిన కొడుకులు, బిడ్డలు, జన్మనిచ్చి కనిపెంచిన తల్లులకు పాదాభినందనలు చేయడం కనిపించింది. ఇక్కడ అంతకుమించి సామాజిక మాధ్యమాలలో 69, 42 సంవత్సరాల వయస్సు ఉన్న కొడుకులకు ఆ తల్లి చిన్ననాటి మాదిరిగానే తలస్నానం చేయిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో ప్రజలను కంటతడి పెంటించాయి. పూర్తి వివరాలలోకి వెళితే.... తెలంగాణ పల్లెల్లో తల్లిని మించిన యోధులు ఎవరు లేరు... లేదని అనడానికి ఈ తల్లి నిలువెత్తు నిదర్శనం. ఖమ్మం జిల్లా పెద్దమండవకు చెందిన 84 ఏండ్ల దానమ్మ మునిమనువళ్ళతో.... మనుమరాళ్ళతో కాలం గడపాల్సిన ఈ వయసులో కన్న కొడుకులకు అన్ని తానై సపర్యాలు చేస్తున్న దృశ్యాలు తల్లిదండ్రులను, పిల్లలను సైతం భావోద్వేగాలకు గురిచేసింది. 84 ఏండ్ల దానమ్మకు బూషి అనే 60 సంవత్సరాల పెద్ద కొడుకు, దశరత్ అనే 42 సంవత్సరాల ఇద్దరు కుమారులకు జన్మనిచ్చిన ఆ తల్లి వారిని కన్నది కానీ వారి భవిష్యత్తును కనలేకపోయింది. చిన్ననాడే ఆ ఇద్దరు పోలియో వ్యాధి బారిన పడిపోవడంతో కాళ్ళు, రెక్కలు చచ్చుబడి పోయాయి. చిన్ననాటి నుండి ఇరువురు కుమారులు నడవలేని పరిస్థితి దాపురించడంతో ఆ సమయంలోనే కన్నతండ్రి గతించి పోవడంతో తన పిల్లలను కంటిరెప్పల నాటి నుండి నేటికి కాపాడుకుంటుంది. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులతోనే వారిని సాదుకుంటుంది. కొంతకాలం కూలీ పనులకు వెళ్ళి సాధుకున్న దానమ్మ ఇప్పుడు వయస్సు మీద పడడంతో ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్, రేషన్ బియ్యమే ఆ కుటుంబానికి ఇవాళ దిక్కుఅయ్యాయి. మాతృ దినోత్సవం నాడు ఆ తల్లి పిల్లలకు తలస్నానం చేపిస్తున్న దృశ్యాలు చూపారులను కంటతడి పెంటించాయి. రాష్ట్ర ప్రభుత్వం, ఇతర దాతలు ముందుకు వచ్చి దానమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని సామాజిక మాధ్యమాల్లో జనం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సృష్టిలో అమ్మ ఎవరికైనా అమ్మే..... తల్లికి పిల్లలు భారం కాదని, ఈ జగత్ కు స్ఫూర్తినిచ్చిన యోధురాలు దానమ్మకు వందనం..... వందనం....

# మూఢనమ్మకాలు నమ్మవద్దు

**సంతాన విషయంలో వైద్యులను సంప్రదించాలి**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





సంతాన విషయంలో మూడు నమ్మకాలు నమ్మవద్దని వైద్యుల సూచనలను సలహాల మేరకే ముందుకు వెళ్లాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో ఓల్డ్ హైస్కూల్లో భారతదేశం లోనే మెగా మొబైల్ ఫెర్టిలిటీ క్యాంపు ఒయాసిస్ ఫెర్టిలిటీ జననీ యాత్రను ఆదివారం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లి కావాలని ప్రతి ఆడబిడ్డ ముఖ్యమైన కోరిక...పిల్లలు కానీ వారికి ఇదొక చక్కని అవకాశం.వ్యాపార ప్రకటనలు నమ్మి చాలా మంది మోసపోతారు అని ఒయాసిస్ జననీ యాత్ర అనేది ఒక మంచి ప్రయత్నం అని అన్నారు.అవగాహన లోపం కూడా పిల్లలు కాకపోవడం ప్రధాన కారణం అని అలాంటప్పుడు వైద్యులను సంప్రదించాలని,మూఢ నమ్మకాలను నమ్మవద్దని అన్నారు.మంచి అలవాట్లు జీవన శైలి ద్వారా సంతాన లేమిఉచితంగా ఒయాసిస్ టీమ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,డా.పద్మిని,డా.శ్రీలత ,డా. జిజ్ఞా,డా. సంయుక్త,మాజీ కౌన్సిలర్లు చుక్క నవీన్,తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,నాయకులు డిష్ జగన్,చెట్పల్లి సుధాకర్,ఆనంద్ రావు,దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్,కోటేశ్వర రావు,తొలిప్రేమశ్రీనివాస్,ములసపు మహేష్, గట్టురాజు, ప్రభాకర్ రావు,లింగన్న, చిట్ల మనోహర్,జంగిలి శశి,గంగాధర్, ఒయాసిస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మందుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని మంత్రి రాజనర్సింహకు వినతిపత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి జగిత్యాల జిల్లా కు అవసరమైన డ్రగ్స్ పెండింగ్ బిల్లు మంజూరు,జగిత్యాల ప్రధాన ఆసు పత్రిలో ఆక్సీ జన్ ప్లాంట్ రిపేర్ చేయాలని, జగిత్యాల నూక పల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు వైద్య ఆరోగ్య సేవలు నిమిత్తం 2 ప్రైమరీ హెల్త్ సెంటర్ లు మంజూరు చేసి,అవసరమైన సిబ్బంది నియామకం చేయాలని, మెడి కల్ కళాశాల విద్యార్థులకు 3 బస్ లు మంజూరు చేయాలనివినతి పత్రాన్ని అందజేశారు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . అలాగే మెడికల్ కాలేజీ కి ప్రిన్సిపాల్,సూపరిండెంట్ లను నియమించాలని కూడా కోరారు

# ఎస్సీ వర్గీకరణ కు కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజ నర్సింహా ని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణకు కృషి చేసినందుకు డా. బి. ఆర్. అంబెడ్కర్ చిత్ర పటాన్ని అందజేసి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, అంతర్గం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, హరీష్, టి ఎ వైయస్ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్,వంతడుపుల అంజయ్య, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎప్ సెట్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎప్ సెట్ 2025 ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కరీంనగర్ శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 5000 ర్యాం కుల లోపు 16 మంది విద్యార్థులు, పది వేల ర్యాంకుల లోపు 51 మంది వి ద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. వారిలో గోకుల కొండ వైష్ణవి 810, బి. మనోజ్ఞ 968 ,బి. సాత్విక్ 1142, స్పూర్తి శ్రీ 1527, బి. శ్రావణి 1803, పి. బ్లెస్సి 2106, పి. చందన 2165, పి. భరత్ రెడ్డి 2815, పి అజితేష్ 3016, కే. అనూహ్య 3503, వి. ప్రవీణ్ 3623, డి. రిషి 3996, జి. అర్చన 4171, ఆర్. శ్రీయాన్ 4246, వి శివాని 4570, బి. స్రవంతి 4957 ర్యాంకులు సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాం కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదం డ్రులను కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అభినందించారు. విద్యార్థుల విజయానికి కారణ మైన కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాలలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్మోహన్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం కోసం పేదల ఎదురు చూపు

### - రేషన్ దుకాణాల చుటూ ప్రదక్షణలు

కొనరావుపేట, ప్రభాతవార్త:

మే నెల ప్రారంభమై పది రోజులు గడిచినా రేషన్ దుకాణాలకు సన్న బియ్యం ఇంకా రాలేదు. దీంతో బియ్యం కోసం పేదలు నిత్యం రేషన్ షాపుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. లారీల కొరత కారణంగా బియ్యం రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు అంటున్నారు. సకాలంలో బియ్యం అందక పేదలు పస్తులుం డాల్సిన పరిస్థితులు దాపురించాయి. మరో రెండు, మూడు రోజుల్లో బియ్యం దుకాణాలకు వస్తాయంటున్న పేద ప్రజల్లో మాత్రం నమ్మకం కుదరడం లేదు. మండలంలో 32 రేషన్ షాపులున్నాయి. ఆయా దుకాణాల పరిధిలో సుమారు 25వేల రేషన్ కార్డులు ఉన్నాయి. ఆయా కార్డుల ద్వారా సుమారు 3వేల క్వింటాళ్లపైనే బియ్యం సరఫరా అవుతుంది. ప్రభుత్వం తాజాగా రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, అదనంగా పేర్ల నమోదు చేసింది. ఫలితంగా ఈ నెల బియ్యం కోటా పెరిగే అవకాశాలున్నాయి. ప్రతి నెల 25 నుంచి నెలాఖరు వరకు ఎంఎల్ఎస్ ప్యాఇంట్ల గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేస్తారు. ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 15 వరకు రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనిపైనే దాదాపు 70శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. వారంతా ప్రతి నెల 1న బియ్యం కోసం దుకాణాలకు వస్తుంటారు. నెల ప్రారంభమై పది రోజులు గడిచినా బియ్యం రాకపోవడంతో దుకాణాల చుట్టూ పేద ప్రజలు ప్రదక్షణలు చేస్తున్నారు.

### బియ్యం వెంటనే పంపిణీ చేయాలి

**- జింక వెంకటి, కొనరావుపేట**

కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం ఇప్పటి వరకు పంపిణీ చేయకపోవడంతో ఎంతో మంది పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో బియ్యం సరఫరా చేయకపోవడంతో వారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. బియ్యం కోసం రేషన్ దుకాణాలకు రోజు వెళ్లి వస్తున్నారు. అధికారులు వెంటనే సన్న బియ్యం పంపిణీ చేయాలి

### బియ్యం రాగానే పంపిణీ

**- డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్**

రేషన్ దుకాణాలకు ఇంకా బియ్యం రాని మాట వాస్తవమే. ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం. రెండు, మూడు రోజుల్లో బియ్యం వస్తాయను కుంటున్నాం. బియ్యం రాగానే వెంటనే పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తాం. ప్రజలు ఇబ్బందులు పడొద్దు.

## రోడ్డు సేఫ్టీ రూల్స్ పై పోలీసుల అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణం లో ఆదివారం రోజున పోలీసులు ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ రూల్స్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిమ్మాపూర్ సీఐ జీ సదన్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకుండా రోడ్డు మీద డ్రైవ్ చేయవద్దని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఒకే ద్విచక్ర వాహనం ముగ్గురు డ్రైవ్ చేయవద్దని సూచించారు. కొత్త బైక్ పూజ రోజు కచ్చితంగా హెల్మెట్ పూజ కూడా చేయించాలని ఆలయ పూజారికి సీఐ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రోడ్డు పై జరిగిన ప్రదేశం లో క్షతగాత్రులకు వీలైతే మానవత్వం తో సహాయం అందించాలని సీఐ సదన్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమం లో గన్నేరువరం, ఎల్ ఎం డీ, చిగురుమామిడి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి సెలెక్ట్ అయిన మానసకు ఆలయ ఫౌండేషన్ ఘన సన్మానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఆలయ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం హుజురాబాద్ పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా సెలెక్ట్ అయిన సందర్భంగా వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. పేద కుటుంబానికి చెందిన మానస ఎంతో కష్టపడి కృషి, పట్టుదలతో జూనియర్ సివిల్ జడ్జి సాధించడం పద్మశాలి యువతి, యువకులకు ఆదర్శమని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదే గుణసాగర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, బైరి సత్యం, బాలు, బత్తుల మనోజ్, చిలుకమారి సత్యరాజ్ పాల్గొన్నారు. కాగా బత్తుల మానస కు ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ భోపాల్ నుంచి ఫోన్ చేసి మానసకు శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## మీనాక్షి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వాకర్స్ స్థానికులు పోలీసులు పాల్గొనగా వైద్య పరీక్షలను నిర్వహించారు సుమారు 300 మందికి పైగా పరీక్షి ంచి బీపీ షుగర్ ఇతర రుగ్మతలను పరీక్షి ంచి ఉచితంగా మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ ఆస్పత్రి ఇంచార్జ ఎడ్ల కిషోర్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో పోలీసుల విస్తృత తనిఖీలు

### సీఐ గడ్డం సదన్ కుమార్

చిగురుమామిడి, ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చిగురుమామిడి మండల కేంద్రం లో ఆదివారం రోజున తిమ్మాపూర్ సీఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో చిగురుమామిడి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. భారత్, పాకిస్తాన్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మండల కేంద్రం లోని ప్రధాన చౌరస్తాల వద్ద, సుందరగిరి లో పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. ఇందుకోసం ప్రత్యేకంగా మండలంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం, ఎల్ ఎండీ, చిగురుమామిడి ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రాజనర్సింహకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ని కలిసి మొక్కని అందజేసి స్వాగతం పలికిన జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## హుజురాబాద్ విద్యా కుసుమాలు రెహమాన్, సాయి వివేకానంద

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం వెల్లడైన టిఎస్ ఎప్సెట్ 2025 ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించారు. పట్టణానికి చెందిన మహ్మద్ రిఫాహ్ ఉర్ రెహమాన్ 309 ర్యాంకు, మంచికట్ల సాయి వివేకానంద 777 ర్యాంకు సాధించారు. రెహమాన్ ఈ ఏడాది జరిగిన




జేఈఈ మెయిన్స్ లో 99.58 ఎప్సెట్ సాధించగా, సాయి వివేకానంద జేఈఈ మెయిన్స్ లో 99.41 పర్సంటేజ్ సాధించారు. రెహమాన్, సాయి వివేకానందలు జేఈఈ అడ్వాన్స్ లో భాగంగా ఐఐటి లో సీటు సాధించేందుకు కృషి చేస్తున్నారు. ఎప్సెట్ తో పాటు జేఈఈ మెయిన్స్ లో మంచి ప్రతిభ కనబర్చిన హుజురాబాద్ పట్టణానికి చెందిన రిఫాహ్ ఉర్ రెహమాన్, మంచికట్ల సాయి వివేకానంద లను తహశీల్దార్ పోతిరెడ్డి రవీందర్, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్, బీజేపీ సీనియర్ నేత గంగిశెట్టి రాజు, ఇన్ఫార్ సాఫ్ట్‌వేర్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి రాఘవేందర్, ప్రాంక్లిక్ ఐటి మేనేజర్ భూపతి శ్రీనివాస్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత గంగిశెట్టి రఘు, న్యాయవాది కేతిరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.బి.ఐ సైదాపూర్ బ్రాంచ్ మేనేజర్ లింగాపురం చంద్రశేఖర్, మిడ్ మానేరు డిఈఈ బండారు సత్యనారాయణ, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ రాజేంద్రం, పలువురు విద్యావేత్తలు, వ్యాపారులు, ప్రముఖులు అభినందించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలికి పరామర్శ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
ఇల్లందకుంట మండలంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కోడం



రజిత ప్రమాదవశాత్తు గుడి కాలు విరుగగా మండలంలోని పాతర్లపల్లికి గ్రామానికి వెళ్లి పరామర్శించిన పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ మానుపాటి సూర్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ క్రికెట్ టోర్నమెంట్ కి బ్యాట్స్ అందజేత

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండల బేతిగల్ గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కి నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిధి డెవలప్ మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి రూ. 7000 రూపాయలు అందించడం జరిగింది. గ్రామ యువత రాకేష్ రెడ్డి కి అభినందనాలు తెలుపడం జరిగింది.



## మండలంలోని ప్రైవేటు పాఠశాలలకు నోటీసు

### -- మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల నిర్వహణకు పాఠశాల విద్యా విభాగము తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు సెలవుల్లో ఎటువంటి తరగతులు నిర్వహించరాదని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వేసవి సెలవులలో తరగతులు నిర్వహించిన యెడల వారిపైన శాఖాపరమైన చర్యలు తీసుకొనబడునని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

**-- ప్రభుత్వ సూచనలు...**

వేసవి సెలవుల సమయంలో తరగతులు నిర్వహించడం ఖచ్చితంగా నిషేధించబడిందని, ఈ సూచనలను ఉల్లంఘించే పాఠశాలలు క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొంటాయని అన్నారు.

**-- మండల విద్యాశాఖ అధికారి సూచన...**

కమలాపూర్ మండల పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని కోరారు. తగు చర్యలు తీసుకోవాలని పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. చీ

## ఘనంగా ధ్వజారోహణ వేడుక

గూడూరు, మే 11, ప్రభాతవా
గూడూరులోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న వర్షిత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి ధ్వజారోహణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈనెల 8 నుంచి అధ్యయన



ఉత్సవాలతో ప్రారంభమైన వేడుకలు మూడు రోజులపాటు దివ్య ప్రబంధ పారాయణంతో కొనసాగగా ఆదివారం రాత్రి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వక్సేనారాధన నిర్వహించి పుట్ట బంగారాన్ని ఆలయానికి తరలించి యాగశాలలో అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజ పటారోహణ సందర్భంగా గరుడ ముద్ద వేడుకను కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాల చార్యులతోపాటు ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకుల బృందం ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతోపాటు లక్ష్మీ నారాయణ స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేసముద్రం, మే 11, ప్రభాతవార్త
మండలంలోని అమీనాపురం గ్రామంలో కృషి విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. ఆటపాటలతో సందడి చేసారు. అప్పటి గురువులు మోడెం రవీందర్, చందా గోపి, శ్రీనివాస్, రవికకుమార్, భాస్కర్, రవీందర్, కుమార స్వామిలను శాలువాలతో ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు వేణుమాధవ్, సతీశ్, సల్మాన్‌ఖాన్, ప్రవీణ్, మనోహర్, రజిని, భవాని, కల్పన, సుప్రజ, కిరణ్మయి, సురేందర్, రమేష్, స్వర్ణలత, యాకలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



## హనుమాన్ స్వాముల నగర సంకీర్తన

గూడూరు, మే 11, ప్రభాతవార్త
గూడూరులోని లక్ష్మీనారాయణస్వామివారి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం హనుమాన్ స్వాములు పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని అలంకరించిన రథంపై ఉంచి ఊరేగింపు ముందుకు నడిపించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి



తరలివచ్చిన హనుమాన్ స్వాములు లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి ప్రారంభించిన శోభాయాత్రను పట్టణంలోని ప్రధాన వీధుల ద్వారా కొనసాగించారు. రామనామ సంకీర్తన, ఆంజనేయస్వామి భక్తి భజన పాటలతో, కాషాయ ధ్వజాలను చేతబూని హనుమాన్‌స్వాములు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తి పారవశ్యంతో నృత్యాలు చేసారు. మహిళా భక్తులు కోలాటాలు వేసారు. ఇంటింటికి భక్తులు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. గురుస్వామి మేర్గు మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్రలో గురుస్వాములు బల్సుకూరి సంపత్, మడిపెద్ది శ్రీనివాస్, దేను సురేష్, మేర్గు మధుకర్, ఎలుగొండ వెంకన్న, ఐలు వెంకటేశ్వర్లు, ఇనుముల దేవేందర్, భూక్య రవి, రవిసింగ్‌రాథోడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో రాజకీయం

గూడూరు, మే 11, ప్రభాతవార్త
గూడూరు బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అధికారపార్టీ నాయకులు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ మండల, జిల్లా నాయకులతో కలిసి ఆయన ఆదివారం నూతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కేవలం బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా చేసారన్నారు. ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్‌పార్టీ వారిని, దళిత గిరిజన సంఘాల వారిని ఆహ్వానించకపోవడం బాధాకరమన్నారు. అందరివాడుగా భావించే అంబేద్కర్‌ను కొందరివాడుగా చేసే విధంగా నిర్వాహకులు వ్యవహరించారని ఆరోపించారు. రాజ్యాంగం ప్రసాదించిన సౌలభ్యంతో రిజర్వేషన్ల ద్వారా పదవులు పొంది ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నవారు ఆహ్వానం ఉండి కూడా రాకపోవడం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరచడమే అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్‌పార్టీ మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుత మానుకోట ఎమ్మెల్సీ రవీందర్‌రావును, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డిలను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించకపోవడం కూడా బాధాకరమన్నారు. అందుకే బిఆర్ఎస్‌పార్టీ పక్షాన ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనను గౌరవించుకున్నామన్నారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు నూకల సురేందర్, చీదురు వెంకన్న, వి కటార్‌సింగ్, ఎండి రహీంపాషా, భూక్య సురేష్, బానోతు రామన్న, కాల్సాని వేణుమాధవరెడ్డి, బోడ ఎల్లయ్య, వీరన్న, శ్రీహరి, రాములు, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ చీఫ్ జస్టిస్‌కు బార్ అసోసియేషన్ సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్‌ను గోదావరిఖని బార్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఆదివారం రామగుండం ఎన్టీపీసీ జ్యోతిభవన్‌లో బస చేసిన ఆయనను మర్యాద పూర్వకం కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించి, పూలబొకే అందజేశారు. శారదానగర్‌లో నిర్మిస్తున్న నూతన కోర్ట్ భవనాలకు నిధులు కేటాయించి, త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలని విన్నవించారు. దీనికి చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే!! పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్, కార్యవర్గ సభ్యులు రాగం శ్రీధర్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కుంచల సునీత, అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు, మున్సిఫ్ మేజిస్ట్రేట్ స్వారిక ఉన్నారు.

## రైల్వే స్టేషన్లలో డాగ్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు

ఓదెల ప్రభాతవార్త:





భారత సరిహద్దులలో ఉద్రిక్తల పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ జా మరియు పెద్దపల్లి డిసిపి.పి కరుణాకర్ ఆదేశాల మేరకు అలాగే పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సుబ్బారెడ్డి పర్యవేక్షణలో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఓదెల మండల కేంద్రంలోని ఓదెల ,కొలనూరు, పొత్కపల్లి రైల్వే స్టేషన్లలో బాంబ్ డిస్పోజల్ టీం మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ అలాగే పార్సిల్ బ్యాగులను తనిఖీలు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రజల రక్షణ అలాగే భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అనుమానాస్పద వ్యక్తుల వద్ద వస్తువులు కనిపిస్తే సందేశ్వదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

## పోషకాహారం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



స్థానిక సంజయ్ గాంధీ నగర్‌లోని ఒరియా కాలనీకి చెందిన నిరుపేద గర్భిణీ ఊర్వశికి నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాత ధర్మపురి నాగలక్ష్మి శ్రీ రమేష్ దంపతులు వారికి పాప పుట్టిన సందర్భంగా నెలకు సరిపడా పోషకాహారాన్ని నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఉద్యోగి కరణ్, సతీష్ తదితరులున్నారు.

## మంజీరా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న గోదావరిఖనిలోని మంజీరా హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇందిరానగర్‌లోని ఆధ్యా బ్యాంకెట్ హాల్ ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ఒక చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు రాంరెడ్డి, పూర్మ సత్యనారాయణ, అజయ్యుద్దీన్, వెంకటలక్ష్మి శ్రీ, పిట్టల రవీందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శనిగరపు కృష్ణ, విజయ, మాట్ల భాను కృష్ణ, నీరటి రమేష్, శోభారాణి, శనిగరపు సతీష్ తదితరులున్నారు.

## నేత్రదాత గడ్డం రాజు సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత గడ్డం రాజు సంస్మరణ సభను వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమానికి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించి, జ్ఞాపికను నేత్రదాత,తల్లి సరోజన మధునయ్య అన్న సంపత్ తమ్ముడు వినోద్ లకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం వెంకటేశ్వర్లు,అల్లం సతీష్, బైరి వినోద్, జీడి నవీ పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించి,కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు నూక రమేష్.కె.మల్లేశం మేర్గు.సారంగం అభినందనలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తలిస్తే కఠిన చర్యలు:ఎస్సై

ఓదెల ప్రభాతవార్త:





ఓదెల మండల లోని మానేరు వాగు నుంచి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని ఆదివారం పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.

# పెద్దపల్లి వార్త



## త్వరలో సొంతింటి కల అమలుకై ప్రయత్నాలు

### ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో కార్మికుల సొంతింటి కల త్వరలో అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ తెలిపారు. సింగరేణి ఓసిపి 1 ఆపరేషన్స్ కార్యాలయంలో ఆదివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై ఐఎన్‌టియుసి ఎల్లవేళలా కృషి చేస్తుందని, అందులో భాగంగా ఈ నెల 7, 8, 9!! మూడు రోజులపాటు ఐఎన్‌టియుసి కోర్ కమిటీ సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని తెలిపారు. పలు పెండిరగ్ సమస్యలపై చర్చించి!! మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారి సహకారంతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు కృషి చేయాలని, అలాగే పలు సమస్యల మీద సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈనెల 20న జరిగే సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



బిగ్ టివి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిభిరారానికి విశేష స్పందన లభించింది. వైద్య శిభిరంలో బీపీ, షుగర్, ఈ సీ జీ, తో పాటు పలు రకాల పరీక్షలను ఉచితంగా చేసి మందులను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో వైద్య శిభిరానికి హాజరై వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలతో మందులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జె ఎస్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ రేవంత్ మాట్లాడుతూ బీపీ, షుగర్ పరీక్షలు చేపించుకోవడం ద్వారా తద్వారా వచ్చే రుగ్మాతల నుండి దూరంగా ఉండటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మిన్ ఐల రమేష్, కుర్మ అరుణ్ , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్లకు పెరిగిన రూ.2వేల వేతనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ జ్యోతినగర్ ఏరియాలో పని చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.2వేల వేతనాలు పెరిగాయి. ఎన్టీపీసీ ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఐఎఎటియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ట్రాక్టర్ యాజమాన్యాలు వెంటనే స్పందించి మూడు దఫాలుగా యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి చివరికి గత వేతన ఒప్పందంపై 2వేల రూపాయలు అదనంగా పెంచేందుకు అంగీకరించారని తెలిపారు. పెరిగిన వేతనాలతో ప్రతి డ్రైవర్‌కు నెలకు 26 రోజులకు వేతనం 17,100 రూపాయలు రానున్నాయని తెలిపారు. ఈ ఒప్పందం మే 01, 2025 నుంచి ఏప్రిల్ 30, 2027 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, ఆంజనేయులు, శివకుమార్, రాజేశం, రాజేందర్, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు ఈ.నరేష్, చిలుక శంకర్, బి.కొమరయ్య, ఎడ్ల రవికుమార్, ఎ.మురళీ, ఎస్.తిరుపతి, బి.శ్రీనివాస్, జె.స్వామి, సురేష్, బి.రమేష్, కోమలరాం, సంజీవ్ తదితరులున్నారు.



## సిపిఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సిపిఎల్ క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమ య్యాయి. పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భద్రాద్రి రాజిరెడ్డి మాజీ కౌన్సిలర్లు మానస గంగయ్య గౌడ్ దండేజమున కృష్ణ కొత్తూరు మహేష్ పలుటీం సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎల్ క్రికెట్ పోటీలలో పట్టణంలోని 9వ వార్డు క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులను పంపిణీ చేశారు ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టి షర్టులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు నాయకులు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో వేసవి శిక్షణ శిబిరాలు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మే 11 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లో ఏదొక ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని బయటకు తీసి అందులో శిక్షణ ఇప్పించి ఆ కళ వారికి ఆర్థికంగా ఉపయోగ పడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకూ చదువుల్లో ర్యాంకులు, మార్కులే ప్రాధాన్యంగా మారిపోయాయన్నారు. చిన్నారులు ఎక్కువ సమయం పుస్తకాలతోపాటు టీవీలు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతుడంటంతో వారి మెదళ్లలో ఊహాశక్తి, సృజనాత్మకత తగ్గిపోతోందని,ఏడాది పొడవునా పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులు, వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌ల ద్వారా ఎన్నో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచనలో భాగంగావేసవి సెలవుల్లోనూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచాలని ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలకు శ్రీకారం చుట్టిందన్నారు.మన జిల్లాలోని జనగామ మండలంలోని కేజీబీవీ చౌడారంలో ఈనెల 5వ తేదీన ప్రారభమైన నివాస వేసవికాల శిబిరం 15రోజుల పాటు జరుగుతుందన్నారు.6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఇప్పటివరకు దాదాపు 56మంది బాలికలు వివిధ కళల్లో శిక్షణ పొందుతున్నారన్నారు.15రోజుల పాటు నృత్యం, సంగీతం, క్రీడలు, యోగా, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి కార్యాచరణల్లో శిక్షణ ఉంటుందన్నారు.నిపుణులైన సిబ్బందితో, సంరక్షకుల పర్యవేక్షణలో, స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ జరుగుతోందిక్యాంపు కోఆర్డినేటర్స్‌గా రాణి, రజిత ప్రత్యేక అధికారిణులుగా క్యాంప్‌లో ఎస్ఓలు పీఈటీలు, సీఆర్టీలు పీజీసీఆర్టీలు, నైట్ వాచ్ వుమన్‌లు నైట్ డ్యూటీలో కూడా ఉంటారని తెలిపారు.

**– వివిధ అంశాలపై శిక్షణ..:** పి ల్లల ఆసక్తికనుగుణంగా కుట్లు, అల్లికలు, ఇండోర్ గేమ్స్, బొమ్మలు తయారు చేయడం, చిత్ర లేఖనం, డ్యాన్స్, సంగీతం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడడం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, స్కిట్స్, మైమ్, యాంకరింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ గణితం, మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం, కథలు చెప్పడం, రాయడం, చేతిరాత అభివృద్ధి పరుచుకోవడం, వ్యక్తిత్వ వికాసం, సైన్స్‌ఎగ్జిబిట్స్ తయారు చేయడం, సామాజిక సేవ, తెలంగాణ సాంప్రదాయ కళలపై శిక్షణ ఇవ్వనున్నరని చివరిరోజు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు.

## హనుమాన్ పెద్ద జయంతి పోస్టర్‌ని
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 20 నుండి జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు, ఈ మేరకు ఆలయ అధికారులు, అర్చకులు జయంతి ఉత్సవాలకు హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే మేడిపల్లి స్నత్య ను ఆహ్వానించారు, అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యేకి అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆలయ సూపరిండెంట్లు సునీల్, హరిహరనాథ్, ఆలయ స్థానాచార్యులు కపిందర్ ,ఉప ప్రధానార్చకులు చిరంజీవి పాల్గొన్నారు

## అగ్నివీర్ మురళి నాయక్ కు అశ్రునివాళి

మల్హార్ రావు, మే 11, ప్రభాతవార్త

మండలంలోని అన్నస్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆధ్వర్యంలో దేశం కోసం,ధర్మం కోసం,దేశ రక్షణ కోసం,భారతదేశ పౌరుల స్వేచ్ఛ కోసం,నమ్ముకున్న సిద్ధాంతం కోసం,దేశ ప్రజల రక్షణే తన లక్ష ్యంగా బోర్డర్ పై సేవలు అందిస్తూ శుక్రవారంతెల్లవారుజామున భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర భరతమాత సైనికుడు మురళి నాయక్ కు ఆశ్రునివాళులు అర్పిస్తూ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించారు. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త

దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం మండల నాయకులు బొడిగె సమ్మయ్య అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు దేశవ్యాప్తంగా మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను రైతు సోదరులందరు పాల్గొని జయప్రదం చేయాలని రైతుబంధు పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ పోరాటం చేస్తున్నటువంటి రైతులను అణిచిపెట్టి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేటువంటి విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం విధానాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, మేరకుర్తి సారయ్య, గిరవైన సాంబయ్య, బొడిగ నారాయణస్వామి, కత్తి సమ్మయ్య, బొడిగ కోటి, బొడిగ సిద్దు, గుండేటి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఖానాపురం, మే 11, ప్రభాతవార్త

మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆ కుటుంబానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఎడ్ల వీరస్వామి, ముదుసు స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా తాటిపల్లి అంజయ్య

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణవాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చొప్పదండికి తాటిపల్లి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేరకు వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎలక్షన్స్ అధికారులుసిరిపురం ఆనందం, పిట్టల లచ్చన్న, తుమ్మ ఆనందం ఎన్నికలు నిర్వహించారు.ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి నూతన కమిటి ఎన్నుకుంటారు.అద్యక్షులుగా తాటిపెల్లి అంజయ్య ఏకగ్రీవంగాఎన్నికైనట్టు ఎలక్షన్స్ అదికారులుప్రకటించారు.మిగిత కార్యవర్గాన్ని అద్యక్షుల అభిష్టం మేరకు గౌరవ అద్యక్షులుగావాకర్స్ క్లబ్ ఫౌండర్ గుర్రం సంజీవరెడ్డి వైద్యుల రాజి రెడ్డిఉపాద్యాక్షులుగాయెలిగేటి సురేష్, మహేశుని మల్లేశంప్రధాన కార్యదర్శగా దండె లింగన్న, జాయింట్ సెక్రటరీగా దండె సత్యానందం, సిరిపురం తిరుపతి, మొలుమారి రమేష్ కోశాధికారి గా దూస రాము ప్రచార కార్యదర్శిగా బొద్దుల కిషన్ కార్యవర్గ సభ్యులుగా పిట్టల లచ్చన్న, దుంపేటి వెంకటేశం, కాసం శ్రీనివాస్, మంచికట్ల విఠల్, సంబోజి రాజేష్, పోతు రాజు, తొడుపునూరి లక్ష్మయ్య, ముద్దం తిరుపతి, గుర్రం చంద్రారెడ్డి, యామ పోచమల్లయ్య, యెన్నం లహరి,బొల్లం సాంబమూర్తి, మహమ్మద్ జహీర్, యెలిగేటి నాగరాజుముఖ్య సలహాదారులుగా గుర్రం హన్మంతరెడ్డి గుర్రం మల్లారెడ్డి,కొల్లూరి ఆనందం కటుకం మల్లికార్జున్, వడ్లూరి లచ్చయ్య,పెరుమండ్ల గంగయ్య ,సామల రాజు చీకట్ల కుమార్ ఎన్నికైనారు.

## క్రీడాకారులకు టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన సిరిపురం సమ్మరాజు

### గంగాధర ట్రైని ఎస్ ఐ కే.స్వాతి, చేతుల మీదుగా అందజేత

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం కేంద్రంలో జరుగతున్న ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంపులోఆదివారం సిరిపురం సమ్మరాజు మెమోరియల్ కప్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ మ్యాచ్ కి ముఖ్యఅతిథి గా ట్రైని ఎస్ఐ స్వాతి పాల్గొన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములు సహజము అని తెలిపారు.యువత ఎప్పుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు మరియు క్రీడాలా వైపు ప్రయాణం చేయాలి అని తెలిపారు క్రీడాలతో యువత మానసికంగా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. జీవితం లో వ్యాయామం ఒక భాగంగా అలవాటుచేసుకోవాలి. ఎందుకంటే ఈరోజుల్లో చెడు వేసానాలు వెళ్లకుండా ఉండాలి అంటే క్రీడాలా వైపు దృష్టి మల్చుకోవాలని కోరారు. ఈరోజుల్లో డ్రగ్స్ గంజాయి యువత చాలా మంది బానిసలుగా మారుతున్నారు ఎస్ ఐ తెలిపారు. సిరిపురం సమ్మరాజు యువ క్రీడాకారులకు 65 మందికి టీషర్ట్స్ స్పాన్సర్స్ చేశారు.వారికి ఎస్ఐ మరియు గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.గత పదిహేను రోజులు నుండి దాదాపు 80 మంది ఉదయం సాయంత్రం కోచ్ గంట విజయ్ ఆధ్వర్యంలో పాల్గొంటున్నారు. ఈకార్యక్రమంలో యువనాయకుడు జాతీయ క్రీడాకారుడు ఠాగూర్ గంట విజయ్ ,కట్ల శ్రీనివాస్ ,గుజ్జెటి లవకుమార్ , ఉపేందర్,గంట, వివేక్, రామకృష్ణ.మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీధర్‌బాబు

కాటారం, మే 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి రాజలింగు ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఓదార్చారు. మృతుని ఆత్మశాంతి చేకూర్చేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. వారితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## త్రివిధ దళాల సైనికుల కోసం పూజలు

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని మల్కాపేటలో గల రామాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో భారత త్రివిధ దళాల సైనికుల కోసం ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి చల్లని చూపులు సైనికులపై ఉండాలని, వారిని ఎల్లవేళలా రక్షించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేవరాజు, ఎల్ల సుధాకర్, బొల్లారం తిరుపతి, దడిగే గంగయ్య, రాజేష్, మహిపాల్, విజయ్, వేణు, బాలయ్య, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఆర్థిక సహాయం

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలోని జడ్పి సెకండరీ పాఠశాలలో 2004-05లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పల్లిమక్త గ్రామానికి చెందిన కొండ కవిత భర్త అనారోగ్యంతో మృతి చెందగా, 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

పట్టణంలోని ఎంఎఆర్ ఫంక్షన్ హాల్లో మహేశ్వరం గ్రామానికి చెందిన లింగాల పద్మ-కుమారస్వామి దంపతుల కూతురు అఖిల-శ్రీశైలంల వివాహ మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మనస్థాపం చెంది యువకుడు మృతి

నెక్కొండ, మే 11, ప్రభాతవార్త

మనస్థాపం చెందిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బట్టు అజయ్(21) అనే యువకుడు తల్లి చిన్నతనంలోనే మృతిచెందగా తాతయ్య నానమ్మల వద్ద పెరిగాడు ఈక్రమంలో నానమ్మ తాతయ్య తనను చిన్న చిన్న విషయాలకే మందలిస్తున్నారని జీవితంపై విరక్తి చెందిన క్షణికావేశంలో ఇంట్లో చీరెతో ఉరివేసుకొని మృతిచెందినట్లు మృతుని అక్క శిరిష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.మహేందర్ తెలిపారు.

## రుద్ర ఫ్యామిలి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే


నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

పట్టణంలోని వరంగల్ రోడ్డు హెచ్‌పి పెట్రోల్ బంకు పక్కన రుద్ర ఫ్యామిలీ రెస్టారెంట్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలను పొంది ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మంత్రివర్యులు దామోదర రాజనర్సింహాను సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మరియు శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ను జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తెలిపారు.ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి నివాసంలో తనతో పాటు ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కలిసిన పేట భాస్కర్ ఎస్సీ వర్గీకరణ అంశంలో మొదటి నుండి అండగా వుండి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో క్రియాశీలకంగా వ్యవరించిన మంత్రి దామోదర రాజనర్సింహకు ఈసందర్భంగా పేట భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సమీకృత వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష సమావేశానికి కలెక్టరేట్ విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ , టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహని ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, మే 11 ప్రభాతవార్త:

మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చెవుల రూపకు రూ 40 వేలు, గొర్రె గొట్టక్క కు రూ 34 వేలు, దెయ్యాల పద్మ కు26 వేలు , తొట్ల చంద్రయ్య కు 13500 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరి అయ్యాయి. ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను బాధితులకు అందించినట్లు మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెకోళ్ల రాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నందికొండ దేవేందర్ రెడ్డి, నాయకులు మెరుగు తిరుపతి, కైరిక రాజు, మారపల్లి కుమార్, గిరిజాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కుంచం సైదులు వివాహానికి హాజరైన మంత్రి పొంగులేటి

రుద్రంపూర్, మే 11 - ప్రభాతవార్త:

పీవీకే 5 లో క్లర్క్ సైదులు వివాహం తల్లాడ మండలం మల్లారం గ్రామంలో ఆదివారం జరిగింది.ఈ వివాహానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వారి మిత్ర బృందం తో కలసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమం లో బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య డేవిడ్ రాజు, నాగేశ్వరావు, నాగార్జున, రాంబాబు,జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రామన్నపేటలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి మే 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ఉపాధి హామీ (ఈజీఎస్) ద్వారా మంజూరు అయిన 10 లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బీం రాజు కనకరాజు ఆదివారం భూమి పూజ చేశారు, సిసి రోడ్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగంపల్లి కిషన్, తిప్పని శంకర్, నారాయణ, బొద్దు తిరుపతి, రాజయ్య, భూమయ్య,కొత్త శ్రీనివాసరెడ్డి, రవి, దుమ్ము నర్సయ్య, శంకర్, పత్తిపాక రాజయ్య, బాలయ్య, చింతకింది శంకర్, రాజేష్, భూమయ్య, గంగయ్య, శీను, బాబు, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి జయంతి వేడుకలు ఆలయ కమిటీ సభ్యుఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి జయంతి సందర్భంగా ఆలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగాఅలంకరించారు. ఉదయం నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు చేసిఅంగరంగ వైభవంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఎసీ చైర్మన్ చెలుకల తిరుపతి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్మెట, మే 11 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2006-07 సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు స్థానిక వినాయక గార్డెన్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడి రెండు దశాబ్దాలకు తిరిగి కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానంచేసి వారినుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. అరుణ్ కుమార్, రవి కిరణ్, కరుణాకర్‌రెడ్డి, ప్రకాష్, సూర్య, సురేష్, పవన్, రమ్యకృష్ణ, సుధారాణి, శ్రీలక్ష్మీ, నవత, మమత, అన్వర్, సుల్తానాబాద్‌రెడ్డి, అజిత్‌పాషా, శ్రీరాములు, చంద్రసేనారెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

గార్ల, మే11 ప్రభాతవార్త:



23సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న 2001-2002 బ్యాచ్ పూర్వవిద్యార్థులు కుటుంబ సమేతంగా ఒకే వేదికపై అపూర్వంగా ఆత్మీయంగా కలుసుకున్నారు. ఆదివారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 23సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అపూర్వ ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొలుత విద్యాలయం కరస్పాండెంట్ వల్లమూడి దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాలయ కరస్పాండెంట్ వల్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి,లను, విద్యనేర్పిన నాటి గురువులు సంగిశెట్టి మాధవరావు, ఎడవల్లి యాదగిరి, కీసర రమేష్‌రెడ్డి, వీరబత్తిని శ్రీనివాసరావు, పసుపులేటి రమేష్, షేక్ మునీర్,లను పూలజల్లులతో మనసారా ఆత్మీయంగా స్వాగతం పలికి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి తీపిగుర్తుగా మెమొంటోలు అందించి గౌరవించారు. పూర్వవిద్యార్థులు చిన్ననాటి చదివిన చదువులు, మనం ఏస్థాయిలో ఉన్నా తెలిసి తెలియని చిన్ననాటి బంగారు దశ తిరిగి రాదని, తీపిగుర్తులను ప్రస్తుతం ఉన్న స్థాయిని మరిచి విద్యార్థి దశను గుర్తుచేసుకుంటు ప్రతిఒక్కరు తీపిజ్ఞాపకాలను నెమరవేసుకొన్నారు. కుటుంబ సమేతంగా ఆత్మీయంగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు భార్య, పిల్లలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు, పలు గేమ్‌లను ఆడి, మథర్స్ డే ఈరోజే కావడంతో కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేశారు. అనంతరం గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పూర్వవిద్యార్థులు, కుటుంబసభ్యులు, పిల్లలు, తదితరులున్నారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం**

పాల్వంచ టౌన్, మే 11 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ లు తదితర అభివృద్ధి పనులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో నిర్మించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం అన్నారు. గ్రామాలలో నిర్మాణం చేపట్టిన, ఇంకా నిర్మాణం చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు దంతెల బోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం ,ఒడ్డుగూడెం, నారాయణరావుపేట, నాగారం, జగన్నాధపురం,బసవతారక కాలనీ, సోముల గూడెం, లక్ష్మీదేవిపల్లి, రేగులగూడెం, తుమ్మలగూడెం, ఉల్వనూరు, మందెరికలపాడు, మొండికట్ట ,కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, పుల్లాయి గూడెం, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో. సిపిఐ నేతలు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి ఇంకా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని కృషి చేస్తూ... కొత్తగూడెం నియోజకవర్గానికి ఎక్కువ నిధులను రాబట్టి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన సంజీవ్ నాయక్

బయ్యారం,ప్రభాత వార్త, మే 11.



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ బానోత్ గోపాల్ తల్లి బానోత్ సుక్కి అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ నాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు రాజ్యా ,బాలు,హనుమాన్,కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ జాధవ్,టీఎస్ టిటిఎఫ్ కొత్తగూడెం జిల్లా నాయకులు మోహన్ రాథోడ్, బాలకృష్ణ, శివాజీ,సాయి,రవి, దేవేందర్, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి (సోమవారం) ప్రజావాణి రద్దు

**కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మే 12వ తేదీన (సోమవారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేనేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం**

**జిల్లా నాయకులు బాణాల. రాజన్న**

మరిపెడ మే 11 ప్రభాతవార్త:



నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా నాయకులు బాణాల. రాజన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని ఆనెపురం గ్రామంలోని వ్యవసాయ కూలీలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!కేంద్రం లో మూడవ సారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని,కార్మిక సంఘాల హక్కుల ను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాలను రద్దు పరిచి, 12 గంటల పని విధానం తేవడానికి చేస్తున్న కుట్రలను కార్మికులు, కర్షకులు,ప్రజలు తిప్పి కొట్టేందుకు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పఠాన్ ఇమామ్ సాబ్, నజియా, సలీమా, రామన్న, పిచ్చమ్మ మల్లికాంబ, జ్యోతి, సుజాత ,మమత, సురేష్ తదితరులు ఉన్నారు.

## సాహిత్య పురస్కారం గ్రహీతకు ఘనసన్మానం

మహబూబాబాద్ బ్యూరో, మే11 ప్రభాతవార్త:



శ్రీశ్రీ కళావేధిక ఆధ్వర్యంలో ఈనెల10, 11వ తేదీలలో ఏలూరు పట్టణంలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో సింధూరం అనే కవితా గానం చేసినందుకు గాను సాహిత్య పురస్కారం అందుకున్న సంకెపల్లి శ్రీనివాసరెడ్డికి ఘనసన్మానం చేశారు. ఈసందర్భంగా సాహిత్య పురస్కారం గ్రహీత సంకెపల్లి శ్రీనివాసరెడ్డిని శ్రీశ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, గజల్ శ్రీనివాస్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటో అందించారు. శుభోదయం సాహజత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ కార్యవర్గం అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వభూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-ఆక్రమించుకున్న భూమిని స్వాధీనం చేసుకోవాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమానాయక్**

మహబూబాబాద్ బ్యూరో, మే11 ప్రభాతవార్త:

జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న సర్వేనంబర్లు



107, 110లో 1.34గుంటలతో పాటు గ్రీన్‌ల్యాండ్, ప్రవేటు ల్యాండ్,లను ఓం నారాయణ లోయ ఆక్రమించుకున్నట్లు ఆరోపిస్తు కఠిన చర్యలు తీసుకోవాలని, 100కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సంఘం(ఎల్ హెచ్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమానాయక్ డిమాండ్ చేశారు. లంబాడ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ ఎస్సి, ఎస్టి కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ భూమిని అప్పనంగా దోచుకొని ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ నెలకు కోట్లరూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకొని ఆభూమిలో ప్రభుత్వ గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారులకు ఈవిషయమై ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూకబ్జాదారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టేవిధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు రాందాస్ నాయక్, శంకర్‌నాయక్, భీముడు నాయక్, మోహన్ నాయక్, అనిల్, తదితరులున్నారు.

## తాటిచెట్టుపైనుండి పడి గౌడన్న మృతి

నెల్లికుదురు,మే 11, ప్రభాతవార్త

తాటిచెట్టుపైనుండి పడి గౌడన్న అక్కడిక్కడే మృతిచెందిన విషాద సంఘటన మండలంలోని ఆలేరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే....మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ప్రభాకర్‌గౌడ్ (49) రోజువారి మాదిరిగానే ఆదివారం సాయిత్రం కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మృతుడు ప్రభాకర్ నడుంచుట్టు ఉన్న మోకు ఊడిపోవడంతో అదుపుతప్పి కిందపడటంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగ మృతునికి బార్య,ఇద్దరు కుమార్తెలు,ఓ కుమారుడు ఉన్నారు.

# పేద యువతుల పెళ్ళిళ్ళకి చేయూత

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



భగవాన్ శ్రీ సత్యసాయిసేవ సమితి జగిత్యాల ఆధ్వర్యంలో ముగ్గురు పేదయువతుల వివాహానికి ఆదివారం చేయూత అందించారు. రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన పేరూరి నాగభూషణం శంకరమ్మ కూతురు శ్రీ చందన, లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల సతీష్ చారి సత్తవ్వ కూతురు శివప్రియ, కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అంకం సంధ్యారాణి శ్రీనివాస్ కూతురు సోనీ ల కు పేద యువతిల వివాహం నిశ్చయం అయ్యింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ సత్యసాయి సేవాసమితి జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు కొత్త ప్రతాప్ సంధ్యారాణి ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన ఒక్కొక్కరికి 15,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, పెళ్లిచీర, మంగళహారతి సెట్, కన్యాదాన తాంబూలం చెంబు, స్టీల్ బిందె, ప్లేట్లు, గ్లాసులు తదితర వస్తు సామాగ్రి తో పాటు 25 కేజిల బియ్యం ను ఒక్కొక్కరికి అందచేసారు. భక్తులు కొత్త ప్రతాప్ సంధ్యారాణి వారి 50 వ పెళ్ళిరోజు జరుపుకుంటున్న ఈ ఏడాది లో 9 మంది బీద అమ్మాయిల పెళ్ళికి సహకరంచడానికి ముందుకు వచ్చినట్లు వారు తెలిపారు. ఇలాంటి గొప్ప సంకల్పాన్ని చేసుకొని పేదలకు అండగా నిలుస్తున్న వీరిని సంస్థ తరపున స్వామివారి కానుకతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్షీ ్మనారాయణ , నలమాస్ రాజశేఖర్, మరియు మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ , బట్టు శ్రీలత, జిల్లా లక్షి ్మ, వూటూరి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి మిత్రుల చేయూత

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఇటీవల సౌదీ ఆరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న వారి మిత్రులు ఎస్సెస్సీ 2010 11 బ్యాచ్ కి చెందిన స్నేహితులు బూట్ల రాజేందర్ కుటుంబానికి తమవంతుగా 7600 రూపాయలు తక్షణ సహాయంగా ఆ కుటుంబానికి చేయూతనిచ్చారు, చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు ఎవరైన పెద్ద మనసు చేసుకుని అ పేద కుటుంబానికి కి అండగా నిలవాలని పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని సహాయం చేయగలరని కోరుచున్నారు,

## గురిజాల హైస్కూల్‌లో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

పట్టణంలోని గురిజాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు తనకు చదువు చెప్పి విద్యా బుద్దులు నేర్పి తమ అభివృద్ధికి దోహదపడిన గురువులను పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గురువులతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అందరు ఇరవై రెండు సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, సుదర్శన్, ఆనందం, బాబురావు, విజయరాణి, రూపమణి, పూర్వ విద్యార్థులు లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, సొసైటి డైరెక్టర్ ఎడ్ల రవీందర్, నాగరాజు, ముత్యాల శ్రీనివాస్, అన్న రాజశేఖర్, పల్లాటి రమేష్, రాజులపాటి అంజన్, గోవిందు కోటి, ఆరె ప్రభాకర్ మర్థ శ్రావణ్, అజ్మీర శ్రీనివాస్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాది

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త

పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాధిలాగా పనిచేస్తారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీడిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య వినోద్, భూక్య మురళి, భూక్య రాకేష్ భూక్య నవీన్, భూక్య గణేష్‌తో పాటు మరికొంత మంది భూక్య హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారందరికి రాణా ప్రతాప్‌రెడ్డి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు దేశ సమైఖ్యతకు పాటుపడుతుందన్నారు. ఇందుకు యువకులు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బుద్ధ శాంతి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



అంతర్జాతీయ బుద్ధ శాంతి, గౌరవ్ శ్రీ సమ్మాన్ 2025 అవార్డు గ్రహీత, మా కామాఖ్య ఆసుపత్రి ఎం.డి శ్రీగద్దె నరహరి ని మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు, కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నరహరి మాట్లాడుతూ..బుద్ద శాంతి అవార్డు రెండవ సారి దక్కడం గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనేనని, అందరి సహకారంతో సంఘ సేవలో పాల్గొంటూ తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చౌటుపల్లి అంజయ్య, తుమ్మల రాజారెడ్డి, దుద్దుల తిరుపతి, నేరెళ్ల లక్ష్మణ్, దాత్రిక లక్షీ ్మనారాయణ, చిలివేరి దిలీప్ గౌడ్, పసుల సుమన్, తిపిరెడ్డి జీవన్ రెడ్డి, ఏలేటి మహిపాల్ రెడ్డి, బండ రాజేందర్, కసాడి తిరుపతి, నేరెళ్ల సృజన్, ప్రశాంత్ బెజ్జారపు, కాటిపల్లి నరేష్ రెడ్డి, ఉమ్మడి సుధాకర్, లక్కం గంగాధర్, చుక్క సాగర్, కల్యాణ్, అనిల్, గుర్రాల రాము, మొండి భూమేష్, అనిల్ రెడ్డి, విజయ్, రాహుల్, వినయ్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాల సంస్కర్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయి

పర్వతగిరి, మే 11, ప్రభాతవార్త

బాలసంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సౌమిత్ర లక్ష్మణచార్యులు అన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని కల్లెడనందు కొలను వెంకటేశ్వరస్వామి సన్నిధిలో 15 రోజుల నుండి నిర్వహిస్తున్న బాల సంస్కార్ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడానికి బాల సంస్కార్ కార్యక్రమాన్ని పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి, సహృదయ సేవాసమితి, కల్లెడ కొలను వెంకటేశ్వరస్వామి సేవక బృందం ఆలయ నిర్వాహక బృందం ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు త్రికరణ శుద్దిని పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు. దేశ భక్తి ఏకాగ్రతను పెంపొందించుకునే విధంగా తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, శ్రీరామకృష్ణ సేవా సమితి బాధ్యులు చింతపట్ల సురేంద్రరావు, చిదురాల వేణుగోపాల్, జూపూడి రఘు, సేవా సమితి సభ్యులు ప్రతాప్, అనిల్, వినిత్, వెంకటేశ్వరస్వామి నిర్వాహక బృందం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని ఆత్మకూరు, దమ్మన్నపేట శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన ఆలయ కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా జంగిలి తిరుపతి, వైస్ చైర్మన్ లు మామిడిపల్లి రమేష్, అత్తెన శివయ్య, ప్రధాన కార్యదర్శిగా పాదం నరేష్, కోశాధికారి శివ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వర్ద మహేష్, కోమటిరెడ్డి తిరుపతి, సహాయ కార్యదర్శిగా జంగిలి మల్లేశం ఎన్నికయ్యారు. సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు గ్రామస్తుల సహాకారంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా గ్రామస్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నామంటూ ఆర్థిక సహాకారం అందిస్తూ అండగా నిలుస్తున్నారు రాఘవపట్నం, గంగదేవి పల్లె గ్రామస్తులు. రాఘవపట్నం గ్రామానికి చెందిన చిట్యాల గణేష్ గత కొద్ది రోజుల క్రితం అకస్మాత్తుగా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఇరు గ్రామాల దాతలు ఆర్థిక సహకారం అందించగా 31 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలకు రెండు గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతుల మిన్న అని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఇతరుల కు సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండాలని దాతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవపట్నం మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, మాజి ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, మాజి ఉపసర్పంచ్ వోడ్నాల అంజయ్య, శ్రీకాంత్, మోహన్ రెడ్డి, మోహన్, రమేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలం నామాపూర్ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రామడుగు నారాయణ, అధ్యక్షులుగా తుడుముల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు అక్కనపల్లి నాంపల్లి, ఆరెల్లి ప్రోచయ్య, డప్పు పోచయ్య, ఆసంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల విష్ణు, సంయుక్త కార్యదర్శిగా మ్యాక ప్రవీణ్, మల్యాల రాజ్ కుమార్ ,కొల్లూరు శేఖర్, ఎలగందుల హరీష్, కోశాధికారి కొల్లూరి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మంద వేణుగోపాల్ , కల్చరల్ సెక్రటరీగా చిర్ర శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం

## హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ వేడుకలను ఆదివారం నాంపల్లి గుట్ట పై అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారుఉదయం శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు అనంతరం ప్రత్యేకంగా వేసిన వేదికపై శ్రీ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై స్వామివారిని దర్శించుకుని కళ్యాణ తంతును వీక్షించారు.. కళ్యాణ ఉత్సవాల్లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.. స్వామివారి కల్యాణాన్ని వీక్షించేందుకు పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి సేవలో తరించారుభక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా ఆలయ ఆవరణలో ఫైర్ ఇంజన్, అంబులెన్స్, పోలీసు బందోబస్తు ను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ ఇన్చార్జ్ నరేందర్ తోపాటు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి/కోరుట్ల, ప్రభాతవార్త:

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి కోరుట్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు విన్నవించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా విచ్చేయగా.. ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రికి విన్నవించినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా.. మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగ్ త్వరగా పూర్తిచేయాలని, ఈ విషయాన్ని అసెంబ్లీలో పలుమార్లు విన్నవించానని గుర్తు చేశారు. మెట్ పల్లి పట్టణంలో నూతనంగా మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మించాలని, కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కాన్ మిషిన్ ఏర్పాటు చేయాలని, అలాగే కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తయి నెలలు గడుస్తున్న అందులో వైద్యుల కొరత ఉన్నందున వైద్యులను నియమించాలని కోరారు. మల్లాపూర్, ఇబ్రహీం పట్నం, మెట్ పల్లి, కోరుట్ల నాలుగు మండలాలకు అంబులెన్సులు సమకూర్చాలని, కోరుట్ల పట్టణంలో గల వంద పడకల ఆసుపత్రిలో అవసరమయ్యే పరికరాలను త్వరితగతన అందజేయాలని, నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవనాలను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# జీవన్ రెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీకి అవసరం

**కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద దిక్కు**

**జీవన్ రెడ్డి అసలైన కాంగ్రెస్ వాది**

**మేము జీవన్ రెడ్డి శ్రేయోభిలాషులం**

**జగిత్యాలలో మంత్రి దామోదర రాజనర్సింహ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి ఆయన పెద్ద దిక్కు అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వ్యాఖ్యానించారు. రెండు రోజుల జగిత్యాల జిల్లా పర్యటన నిమిత్తం శనివారం రాత్రి ధర్మపురి విచ్చేసిన మంత్రి రాజనర్సింహా ఆదివారం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య సేవలు, ఆసుపత్రుల బలోపేతంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి రాజానర్సింహ చేరుకొని కొంత సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తాజా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల మధ్య వార్ నడుస్తుందన్న ప్రశ్నలకు మంత్రి రాజానర్సింహ సమాధానమిస్తూ మేము జీవన్ రెడ్డి అన్న శిష్యులం, ఆయన కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు, పెద్ద అసెట్ అంటూ చెప్పారు. అసలు, సిసలైన కాంగ్రెస్ వాది జీవన్ రెడ్డి, మేము ఆయన శ్రేయోభిలాషులము, పార్టీలో అందరికంటే సీనియర్ నాయకులు, పార్టీకి మంచి సలహాలు, సూచనలు ఇస్తారు, మంచి ఆలోచన పరుడని జీవన్ రెడ్డి గురించి మంత్రి రాజానర్సింహ వాస్తవాలను వివరించారు. మేము ఆయన కంటే పార్టీలో జూనియర్లమని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి గురించి పార్టీ ఆలోచిస్తుందని, ఆయనకుమంచి జరుగాలానే ప్రయత్నం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దుర్గయ్య, నక్క జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, గిరిధర్, బొల్లి శేఖర్, నాగరాజు, తదితరులున్నారు



# వైభవంగా శ్రీ నృసింహుడి జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష్మీ నృసింహుడి జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేదపండితులు ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పంచోపనిషత్తులతో అభిషేకం, సహస్రనామార్చన, హారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్తంభోద్భవ పూజా నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కనిపించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు స్వామివారిని దర్శించుకుని పూజలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కమిటీ ధర్మకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

ధర్మపురి, ప్రభాతవార్త:







ప్రజల ఆశీస్సులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం నృసింహస్వామి జయంతి కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు నరకాన్ని చూసారని, వారి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు కేవలం ఆస్పత్రులను నిర్మించి వాటిలో ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా, సిబ్బందిని నియమించకుండా వదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో మొదటి దశలో 24 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేశామని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని , ఏ రాష్ట్రంలో సైతం కుల గణన చేయలేదని పేర్కొన్నారు. కుల గణన అనేది కులాలకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, కుల గణనతో సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర విషయాల గురించి అవగాహన వస్తుందని అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎలాంటి విమర్శలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి నిర్మాణానికి అనుమతులు మాత్రమే తీసుకువచ్చారని , పూర్తిస్థాయిలో నిధులను కేటాయించలేదని, వైద్యుల నియమాకం, వైద్య సేవలు అందించేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. త్వరలో ప్రభుత్వ సహకారంతో మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరి చెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.